Regd No. M. 3289 విడిపత్రిక అణా Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 102445 జూన్ ౧౪ వ తేది ౧౯౩౭ సోమవారము అర్ధసం॥ చందా ౩

తూపుబజారు హైద్రాబాదు - దక్కన్.

సంపుటము ౧౨ — [illegible] సోమవారము — [illegible] — సంచిక ౧౧

[illegible]

నిజాంరాష్ట్ర ప్రథమ మహారాష్ట్ర మహాసభ

మహాసభాధ్యక్షుల సన్మానము అదర్శముగ రామచంద్రనాయకుగారు ప్రబోధించుట

[illegible]

విద్యావిధానము

[illegible]

వ్యవసాయకులు

[illegible]

సాహుకారులు

[illegible]

చలువ వత్తులు——

——సునీతుడు

భారత సేవా సదనము

ఈసంస్థ నిజాం [illegible] నుండి నెల ౧కి రు ౫౦-౦-౦ లు సహాయము చే ౧౯౩౬ ఫిబ్రవరి ౧౫ వ తేదిని [illegible] [హైదరాబాదు] లో స్థాపింపబడినది. [illegible] యను డా॥ ఉ. పి. [illegible] సభ్యులుగాని, అభిమానులుగాని [illegible]. ఈసంస్థయొక్క ఉద్దేశము [illegible]

"[illegible] చేసిన తప్పులు [illegible] గర్భహత్యలు శిశుహత్యలు, [illegible] సోదరీమణులకు [illegible] వారి [illegible] నుండి [illegible] వచ్చినవారి మాన, ప్రాణములకు ఏమీ భంగము లేకుండా [illegible] కల్పించి [illegible] జననికి [illegible] నిర్ణయముగా నే యుండును. [illegible] ప్రకటింపబడును {18-3-1937 నాటి గోలకొండ పత్రిక చూడుడు}

[illegible] ఒక ఉదార మైన [illegible] అట్టి భ్రూణహత్యల [illegible] జరుగకుండ, [illegible] ఈసంస్థలో చేయబడుట [illegible]?

17-5-37 నాటి గోలకొండపత్రికలో "జిజ్ఞాసువు" అను పేరుతో ప్రకటింపబడిన విషయమునకు శ్రీ పి. ఏ. [illegible] సమాధానమిచ్చుచు, వ్రాసిన ఈవాక్యములు—గర్భము గాని, అనాథలుగాని ఈసంస్థయొక్క సహాయమును [illegible] బాలికలను [illegible] సనాతన [illegible] వివాహోపనయనాది క్రియలు జరుపబడును..........ప్రయివేటుగా రహస్యముగా జరుపవలసిన సంస్థయని నేను చదువరులకు తెలుపవలసిన అవసరం లేదు........ ఈసంస్థ ఇప్పటివరకు సర్కారునుంచి పొందిన సహాయంతప్ప తదితరుల ఎవ్వరిసహాయమును గాని, చందాలుగాని పొందలేదు.........చందాలు చేయవలయునను తలంపుకూడా యిప్పటికిలేదు" "వివేకిని సనాతనధర్మానుగుణ్యముగా" అను వాక్యము తమాషాగానున్నది. భ్రూణహత్యకు ప్రవేశించినంతట తప్పుమార్గముగా పుట్టినసంతతికి వేదోక్తముగ గాని పూర్వోక్తముగగాని వివాహోపనయనములు చేయించుట సనాతనుల కంగీకారమే కాబోలు! రహస్యమనుచున్నారేకాని, పత్రికలలో వెల్లడించినతర్వాత ఎవరికద్దు రహస్యము?

సిరిసిల్ల ఆంధ్రమహాసభ

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులగు శ్రీయుత కొండా వేంకట రంగారెడ్డిగారు తాము పరివారముతో కరీంనగరముజిల్లా పర్యటనము చేయుచున్నట్లు రెండుమూడు గోలకొండపత్రికలలో చూచినాను. వేసవికాలములో వీరికార్యదీక్షత, వారికి గ్రామములందు జరుగుచున్న సత్కారములు మిక్కిలి గర్వించవలసియున్నది. వీరు నిండువేసవిలో, స్వంతమోటారులో పర్యటనము చేయుచు, గ్రంథాలయముల స్థాపన, పునరుద్ధరణ మొదలగు కార్యములు నెరవేర్చుచున్నందున మిక్కిలి అభినందనీయులు. ఇట్లు ఇంతవరకెన్నడును జరిగియుండలేదు. 31-5-37 నాటి గోలకొండపత్రికలో "కరీంనగరజిల్లాపర్యటనము" అనువార్తలో [illegible] గారు వ్రాసినది—"శ్రీ. రామారావు, [illegible] గ్రామములకు వెళ్ళియుండినందున వారితో సంభాషించుటకు వీలుకలుగలేదు. అంతేకాదు, ఈకారణమువలన సిరిసిల్లాంధ్ర మహాసభయొక్క లెక్కలు స్థాయిసంఘమునకు చెందవలసిన పైకమును గురించి మాట్లాడి, పైకము రాబట్టుకొను వీలుకలుగలేదు. దాదాపు రెండుసంవత్సరములుగావచ్చినందున సిరిసిల్లలో ముఖతః వారితో లెక్కలపరిష్కరింపబడ ద్రవ్యము స్థాయిసంఘకోశమున చేర్చుకొను వీలుకలుగుననుకొని [illegible] పోవువారు [illegible] ఏర్పాటు చేసియుండలేదు. అధ్యక్షులవారు అనాడు సిరిసిల్ల వర్తకుల సంగతి పయిమహాశయులకు ఎన్నిరోదినములక్రింద తెలుపబడియుండెను, వారు తమ ఆనాడు[illegible] ప్రకటించియైనను యుండలేదు. ప్రజాహితకార్యములపట్ల ఇట్టిజవాబుదారీలేనివర్తనమునుగూర్చి అధ్యక్షులవారు నొచ్చుకొని విచారమును తెల్పిరి." ఈవిషయము ఆంధ్రులకు చాలాకష్టము కలిగించినది. ఇంకను ఈమహాశయులు తమతత్త్వము మార్చుకొనకుండుట చాలా హాస్యాస్పదము.

ద్రౌపది వస్త్రాపహరణగాథ సత్యమేలగాదు?

శ్రీ మహాభారతమందలి ద్రౌపదివస్త్రాపహరణకథ యసత్యమనియు, ప్రక్షిప్తమనియు వ్రాసినట్టి పైడిమఱ్ఱివెంకటసుబ్బారావుగారి వ్యాసమును పరిశీలించితిని.

రామకృష్ణాదులు అవతారపురుషులుగారని కదా వెంకటసుబ్బారావుగారి సిద్ధాంతము, అట్లయిన, రామాయణ భారత భాగవతాదిమహాగ్రంథములును, చతుర్వేదములును, వేదాంతసారంబైనట్టి భగవద్గీతయు, పురాణములును, మన్వాదిమహాపురుష కృతములగు ఆతిశాస్త్రములును, యింకెన్ని మహాత్ములను పూర్వకవులచే రచింపబడిన పుస్తకములు బూటకములేగదా! జరిగినవి జరుగనట్లును, జరుగనివి జరిగినట్లును వ్రాయుటకు కృతేద్వాపరపురుషులగు వ్యాసవాల్మీకి యిత్యాదిమహాపురుషులకేమి యవసరముగలైను? వేలసంవత్సరములు ఘోరతపంబులాచరించి యాతత్పలితమునకు శ్రీమహావిష్ణు సాక్షాత్కారమునుబడసి, భారత భాగవత రామాయణాదుల వ్రాయకల్పితులై, భవిష్యద్విషయంబుల [illegible] వేరవింబిరి [illegible] బూటకముల వ్రాసి నేటి కలియుగపురుషులచే పరిహాసనీయులుగా దలంచితిగాబోలు?

ద్రౌపది వస్త్రాపహరణగాథలో పైడిమఱ్ఱి వెంకటసుబ్బారావుగారికి గల్గిన సందియములు కడువిచిత్రమైనవి. "మదోన్మత్తుడా [illegible] తారతమ్యమును సభలో విడిచిపెట్టుటచే. స్త్రీజాతివమానమును. సుయోధనాదుల నీచమును తెలుచున్నది. యుద్ధమందుకర్ణుడు విరథుడైనప్పుడే కృష్ణుడు కర్ణునిగూల్పుమని నరునకాజ్ఞయిచ్చెను. అది అధర్మమనికర్ణుడనెను. అంతకృష్ణుడు నిండుసభలోకి ద్రౌపదిని బిలిపించినపుడా ధర్మమేమాయె"నని యడిగెను. కృష్ణుడట్లనుగనేల? ద్రౌపదికి మానభంగ మొదవ్వునపుడా న్యాయమెందుబోయెనని యడుగవలదా! యని సందియము. సుయోధనుడు సభకు ద్రౌపదిని ఎట్టులైనను రప్పింపవలయునని కర్ణునితో యోచన చేసియుండెనుగాని, వెనిసహాయము వస్త్రాపహరణము, జరుపుటను అతనికన్నపెద్దగేస్తుడగు దుశ్శాసనుని కాజ్ఞనొసగెను. అప్రశ్నదుర్యోధన దుశ్శాసనుల మరణమపుడు కృష్ణుడుగాని, పాండవులుగాని యడిగియుండుదురు. అసందియమున కాయా భారతపర్వముల జూచుకొనగును. కాని, సామాన్యస్త్రీలే పరపురుషుల కంటబడుట కిష్టపడనివిషయములో, సవంతీయులు, వదినగారు, పుణ్యస్త్రీయమంద పరప్రసాదమునజన్మమొంది, జగద్విఖ్యాతి గాంచిన పాండురాజునకోడలై, బలపరాక్రమసమన్వితులై కూరగ్రేసరులగు ౫ గురు భర్తలగాంచి, మహాపతివ్రతయని ముల్లోకములచే పేరుగాంచిన ద్రౌపదియేడ! విడుసభలోకి ఏకవస్త్రయై బిలువనంపినంతమాత్రమున వచ్చుటేడ! యిదెంతసత్యమో పాఠకులే నిర్ణయించుకొందురుగాక! దీనినిబట్టి యామహాగ్రేసరచక్రవర్తి కోడలియగు సుయోధనునిచే ప్రవేశింపబడి; నావివేకహీనుండగు దుశ్శాసనుడు, అమహాపతివ్రతను నిండుసభలోనికి కొప్పుపట్టియీడ్చుకొనిరాగ, యిబలయగుటచే, చేయునదేమియులేక రక్షకులెవరు లేమిచేసి, జగద్రక్షకుండైన శ్రీకృష్ణునిగూర్చి ఎలుగెత్తియార్చెను. దీనివిషయమై యొకసందియమువలదు. భారతమున శ్లోకములో "ద్వారకావాసి"యని యుపయోగింపబడినదని శ్రీకృష్ణుడు ద్వారకలో శయ్యాసనమునుండి ద్రౌపదియార్తి నాలించి హస్తినకువచ్చెననియు "ద్వారకావాసి"అని కాలినడకతో యనియుండుటచే, కృష్ణుడు, ఏడెనిమిదివందలమైళ్ల దవ్వుననున్న హస్తిన కెట్లునడచివచ్చెనను సందియము వెంకటసుబ్బారావుగారికి గల్గినది. సరియే హస్తినలో నిండుసభలోగదా యామెకు పరాభవము జరిగినది. ఆమెయార్తి నాలించి కృష్ణుడువచ్చెనుగాని పిలువని పేరంటమునకు రాలేదుగదా! తలిమ్మా నిజానిజములెట్లున్నను! ద్రౌపది ఎంతపెద్దగాకేక వేసినను ఏడెనిమిదివందలమైళ్లదవ్వుననున్న ద్వారకలో కృష్ణునకు వినపడవలయును? దీనినినమ్మినచో వారిప్రశ్నకు తదుపరి జవాబివ్వవచ్చును. ద్రౌపది పిలుపువినబడినది సత్యమైన కృష్ణుడొకవేళ కాలినడకన వచ్చినను యాపరాత్పరునకది యొకవిశేషము గాదనినమ్మవగును. ఇంతమాత్రమునకే కృష్ణుడు అవతారపురుషుడుగాడనియు, ద్రౌపదీ వస్త్రాపహరణగాథ గాసత్యమనుటకువీలులేదు.

భగవంతుడు ప్రతివిషయమునందును ప్రత్యక్షముగను [illegible] సంగడు. అయిన అట్లుజేయుచున్న ముందుజగద్రక్షకు డెట్లు? [illegible] భక్తులకు దర్శనమిచ్చుచు, భగవంతుడేలేడని దుష్టులకు ఘోరదండనము లాచరించువారల శిక్షించుచుండును. కృష్ణుడు వస్త్రాపహరణమప్పుడు శయ్యాసనమునుండెనని క్రిందటి శ్లోకములో జెప్పిన [illegible] సమయమున యచ్చట లేనని [illegible] మాత్రమున కృష్ణుని పరమాత్మత్వము [illegible] భావ్యమా! అయినట్లున్న హస్తినకు రావలసివచ్చెడిది. [illegible] ఎంతటితో భాగవత [illegible] దుష్టులగు దుర్యోధనాదులను [illegible] ఏడి! పాండవులను స్త్రీనిష్ఠకు ఫలితమేడి! [illegible] ధర్మమేజయమని లోకమునకు తెలియజేయుటెట్లు? అట్లన్న భగవంతుడు [illegible] యను ప్రశ్నగలదు. ఒకప్పుడు [illegible] విష్ణుమూర్తిని [illegible] స్వామీ! నీవవలంబించిన దశావతారములలో రామకృష్ణావతారములే మిక్కిలి పుష్కలమైనవి. అందులో ఒకదానికొకదానికి సంబంధములేదు. లోకమేదీని నిన్ను పుపమానముగ తీసికొనవలయునని సార్థింప నా పరమాత్ముడు, "నారదా! నరుడు తన ప్రవర్తనమందు రామావతారము ననుసరింపవలెను. ధర్మమందు కృష్ణావతారమందెట్లు జెప్పితినో యట్లునడువవలయు"నని జవాబిచ్చియుండెను. దీనిమూలమున కృష్ణునసత్యమాడెనన్న విరుద్ధమేమి యుండదు.

ఓ పాఠకులారా! నేనుదహరించిన స్వల్పవిషయములతో పైడిమఱ్ఱివెంకటసుబ్బారావుగారి సందియములన్ని దీరునని దలంచుచున్నాను.

పైడిమఱ్ఱి వెంకటసుబ్బారావుగారివ్యాసము ఈశ్వరనామసంవత్సర వైశాఖశుద్ధ ౧౩ లు సోమవారంనాటిపత్రికలో అనుబంధములో నున్నది.

చతుర్వేదుల వెంకట సుబ్బావధానులు

హిజ్‌మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

తగ్గింపు ధరలు

His Master's Voice

పేరు	మాడల్ నంబరు	మొదటిధర	తగ్గింపుధర
పోర్టబుల్	౧౨	రు ౧౦౦౦ లు	రు ౮౦ లు
రంగులలో చర్మముకప్పుగలది ,,		,, ౧౦౦ ,,	,, ౮౦ ,,
మంచిఫేషనులో	,,	,, ౧౦౦ ,,	,, ౧౦౦ ,,

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును

స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి జి. చిమలి

జాంబాగు, హైదరాబాదు దక్కన్.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

ఫుల్‌లెన్ సూటర్స్, ఫుల్‌లెన్ అండ్ కాటన్ సాక్స్. బ్లౌజస్ మొదలైన అన్ని రకములు కాటన్ అండ్ సిల్కులో, ఫ్రాక్స్ అన్నిరకములు, సిల్కు అండ్ కాటన్ దస్తీలు, ఫర్ ఫోల్డింగ్, చెస్టర్ ఫోల్డింగ్, సాలార్‌జంగ్ కేప్, కాశ్మీర్ ఫుల్‌లెన్ మొదలైన అన్నిరకముల టోపీలు సిద్ధముగా దొరకును

ముఖ్యముగా గమనింపుము —ఆర్డర్లపై కోరిన ప్రకారం టోపీలనుయిరువదినాలుగుగంటలలో తయారుచేసి యివ్వగలము.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

బస్‌స్టాండ్ కోఠీ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్షిణ

ఉర్దూ ప్రతికూలు రకు "రహాబర్" గారి సవాలు

ఉస్మానియా మెట్రికులో ప్రథమతరగతియందు అందరు హిందువులే

"రహాబర్" గారి సవాలు

[illegible]

బహిరంగ విజ్ఞప్తులు

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ మందిర విస్తారణ నిధి

ఆంధ్ర మహాశయులకు విజ్ఞప్తి

అయ్యలారా!

[illegible]

ఇట్లు విన్నవించు

[illegible]

హైదరాబాదు హరిజన సేవకసంఘమునకు విరాళములు

[illegible]

మొత్తము [illegible]

[illegible]

హైదరాబాదు ఆర్యవైశ్య బాలికా సంఘమువారికి విన్నపము

[illegible]

ఇట్లు
[illegible]

పానంపేట గ్రంథాలయ స్థాపకులు

[illegible]

ఇట్లు
[illegible]

దినార్థరక్ష ఇండియా ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ లాహోరు

జీవితభీమాలో "అన్నిటికి ఒకటే" పాలసీ

వేరే వ్యయములేదు

ఎట్టిదైన స్వాభావిక మరణము రు 1,000	క్లెయిము భీమాచేసిన ధనమునకు ద్విగుణముగా పంపబడును.
ఎట్టి అకస్మాత్మరణమునకైనను రు 2,000	
కొన్ని అకస్మాత్ మరణములకు రు 3,000	

పాలసీదారులకు ఆదాయంప్ర.

ప్రీమియములు 12 % తగ్గింపబడినవి.

[illegible]

మెసర్సు కె. ఆర్. చారి అండుకో

[illegible]

బీజ్ బంద్

మద్రాసు ఆర్యవైద్యాశ్రమంవారి ప్రసిద్ధికెక్కినమందు.

నిరోధిత వీర్యమును గట్టిపరచును. [illegible] తొలగించును. సంసారసుఖమునిచ్చును. సంతానవంతులుగ జేయును.

[illegible] 2-8-0 [illegible]

ఆంధ్రశ్రీకంపెని

[illegible]

హైదరాబాదు-దక్కన్.

తెలంగాణా వార్తలు

గొప్ప రైల్వేబస్సు ప్రమాదము

నల్లగొండ అమర్దాదు

యీనెల ౩౧ వ తేది సాయంత్రం ౪-౩౦గంటల సమయము నల్లగొండనుండి హైదరాబాదునకు పోవుచున్న రైల్వే మోటారు బస్సు చౌటుప్పల అను గ్రామమువద్దకు వచ్చేసరికి బస్సులోని ఏదోయొక పనిముట్టు చెడిపోయి డ్రైవరుస్వాధీనమునుండి తప్పిపోయెను ఆయినను స్వాధీనమునకు తెచ్చుకొనుటకు పాటుపడుచుండువంత హైదరాబాదునుండి నల్లగొండకు తప్పుమార్గమువెంట చాలవడిగాపోవుచున్న రైల్వేబస్సు దీనితోఢీకొనెను రెండుయింజనులకును గొప్ప నష్టము చేకూరెను హయిద్రాబాదునుంచి వచ్చుచున్న మోటారు తల్లకిందుగా ఒక గోతిలోపడెను అందులోవున్న ప్రయాణీకులలో ఒకవృద్ధుడు గొప్పగాయములకు గురియై తల, ముక్కు, ముఖము తునాతునకలై మరుక్షణమే అసువులబాసెను మరి ౭-౮ మందికి సామాన్య గాయములుతగిలినవి రెండవ మోటారు గవాక్షములనుండి దుమికి ప్రాణముల దక్కించుకొనిరి నల్లగొండనుండి పోవుచున్న మోటారు ప్రయాణీకులకు ఎటువంటిగాయము అంతగా తగిలియుండలేదు ఈరోడ్డుపైనడచుబండ్లు మిక్కిలిగా చెడిపోవుచునేయుండును కొన్నిసమయములందు మోటారు చెడిపోవుటచే గంటలకొలది ఆడవులలో ఎండలో నీరు, ఆహారము లేకుండ బాధపడుచుందురు. దోవయు బాగుగాలేదు.

భగవాన్లాల్ నారాయణజీ
అత్తరు వ్యాపారులు
మచ్లీకమాన్, హైదరాబాదు
మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయడబ్బీలు జర్ద మొదలగునవి అమ్మబడును

గోదావరిపై వంతెన నిర్మాణపు ఆలోచన

విలేఖరి

లక్షెటిపేట 2-6-1937

కాలమానము

జూన్ ౧ వ తేదీన వరంగాలో వేడిమి ౧౧౨ డిగ్రీలకంటె హెచ్చినది ఈదినము ఉదయము ౧౧గంటలవేళ ౧౦౬ డిగ్రీలున్నది. నిన్నటిరాత్రి కొన్ని పెద్దమేఘములు ఆకాశమందు కనుబడి సుమారు ౯ గంటలవేళ అత్యుష్ణమైన వడగాలి బయలుదేరి రాత్రియంతయూ వీచుచుండెను ఈగాలియొక్క వేడిమినలన రాత్రి దుప్పట్లుతడుపి కప్పుకొనవలసి వచ్చినది.

ఉద్యోగస్థుల దౌరాలు

తామేరాతు చీఫుఇంజనీరుగారు దౌరాచేయుచు నిర్మలనుండి ఇందనపల్లికివచ్చి అక్కడ మకాముచేసి అక్కడనుండి లక్షెటిపేటకు వచ్చియుండిరి గోదావరినదిపై ఆనకట్టగానిలేక వంతెనగాని కట్టువిషయమైవారు ఇచ్చట ఈనదిని రెండుచోట్ల చూచివెళ్లిరి, ఇక్కడ ఆనకట్టగాని లేక వంతెనగాని కట్టినయెడల ఈప్రాంతపు ప్రజలకు అత్యంతసౌకర్యము కలుగునని వేరుగా చెప్పనవసరము లేదు

ప్రసిద్ధ లోకామయహార
కస్తూరి మాత్రలు
జలుబు, జ్వరము, దగ్గువగైరాలకు చాల ఉపయోగము.
సీసాంకి రు౧ ౦-౪-౦.
శ్రీసీతారాఘవ ఔషధాలయం
మైసూరు
ఏజంట్లు:-భగవాన్లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారులు
హైదరాబాదు దక్కన్

అత్రాఫుబల్దా బాగామొజుజిల్లా ఆంధ్రజన సంఘ కార్యకారిణీ సభ

ఫైసర ౨౨ ఖుర్దాదు ౧౩౪౬ ఫ నాడు హైదరాబాదు(దక్కన్ లో)నారాయణగూడెమునందు సమావేశమయ్యెను-కార్యదర్శులచే కార్యకారిణీసభకు ఆహ్వానలేఖలు పంపబడియుండెను గాన [౮]గురు కార్యనిర్వాహకసభ్యులు[రు] ఇతరులును వచ్చియుండిరి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇరువురుకార్యదర్శులునుండిరి.

కార్యదర్శిగారిచే ఈ తేదివరకుజరిగిన ఆదాయవ్యయములు చదివివినిపించబడెను,

ఆదాయము రూ౨౬-౬-౦లు, వ్యయము ౨౫-౪-౮ నిలువ ౦-౧-౪

అనంతరము ఈక్రిందనుదహరించిన ఆదాయవ్యయములఅంచనప్రవేశపెట్టబడెను. సభ్యులేకగ్రీవముగా అంగీకరించిరి

ఆదాయము రూ౫౧ వార్షికచందాలు ౫౦సభ్యులనుండి వచ్చురనుకొనుచు రూ. ౧౦౦౧లు-

వ్యయము ప్రచారకునివేతనము రూ౩౦౦లు, ప్రచారకుని ప్రయాణ రూ౧౨౦లు వ్యయములు-ఇంకనుఇతరములు కలిసి మొత్తము రూ౫౧౨ పోను రూ౪౮౯ నిలువ-

ఈశ్వరసం॥ చైత్రశు౫ సోమవారము [౧౧ ఖుర్దాదు ౧౩౪౬ ఫ]నుంచి శ్రీయుత ఒంటి చినరామారెడ్డిగారిని ప్రచారకునిగానియమించి వారికి మాసమునకు రు౨౫లు యియనది రూపాయీలవేతనమును,అవసరమైనప్రయాణఖర్చులను, యొసంగుటకు సభ్యులచే తీర్మానింపబడెను-

జిల్లాప్రచారకుడు ప్రతివారము తనచేగావింపబడిన కార్యక్రమనివేదిక కార్యదర్శులకు పంపించవలెను. కార్యదర్శులు దానిపరిశీలించి స్థానిక పత్రికలలోప్రచురింపవలయునని తీర్మానింపబడెను

సభకువిచ్చేసిన యితరసభ్యులలో శ్రీయుత శివదేవపల్లి వెంకటరామలక్ష్మీనర్సింహరావు గారు రు౧౦లు శ్రీయుత ఆరుట్ల వెంకటరావు నారాయణపురము,గారు రు౫౪లు-విరాళములను సంగుటకు వాగ్దానము జేసిరి-

శ్రీయుత రాఘవరెడ్డిగారు [అధ్యక్షులు] సభాచర్యలు ముగిసినపిమ్మటసభ్యులందరికిని ఉపాహారవిందొసంగిరి-

ఎండలతీవ్రము.

మెదకుజిల్లాలో చేరిన సిద్దిపేట గ్రామములో వేడిమి భరింపరానిదిగాయున్నది. వేడిమి నిట్టి ౧౧౫ డిగ్రీలకున్నందున వేడిమియుండునని తలపబడుచున్నది. కొన్నిరోజులక్రిందట మాత్రము ఎలుకలుపడుట ప్రారంభించినందున గ్రామము వదలతలంచియుండిరి. కాని ఎలుకలుపడుట ఆగిపోయినది. ఇదివరకున్న తహశీలుదారుగారి కాలములో గ్రామమున ఒకగడియారము పెట్టించి గంటలుకొట్టించుచుండిరి. కాని వారు మార్చబడినకాలమునుండి యింతవరకు ఆపివేయబడినది ఈవిషయము మండలాధికారివద్ద కొందరు చెప్పినట్లును, మండలాధికారిగారువచ్చి పరిశీలించి గడియారమును స్థాపించుటకు ఆజ్ఞాపించినట్లును తెలియుచున్నది. ప్రస్తుతముగారు తహశీలుదారునుగురించి ఒకఫిర్యాదు చేయబడినందున మండలాధికారిగారు విచారించగా అబద్ధమని తేలినది.

స్త్రీలకుయౌవ్వనవర్ధని

వేసవికాలం "పిల్లలు జాగ్రత్త" పెద్దవారలకే దాహామెక్కువై నాలుక యెండిపోవుచున్నది నోరెరుగని పసిపిల్లలు తల్లిపక్కలో పరుండపెట్టుకొని యెల్లప్పుడు పాలిస్తేనే వర్తిలుదురు. గాని అవుపాలిస్తే వేడిచేయును. వుడుకుచేసి కురుపులు, గజ్జిపుట్టును. శరీరపుష్టి సన్నగిల్లును. పెద్దవారైనతర్వాత కోపిష్టులగుదురు బర్రెపాలు రోగములను పుట్టించును డబ్బాపాలు, హార్లిక్సువగైరాలు పిల్లలకు కడుపులోబల్ల [గడ్డపుట్టించును] కుదురుటకు వందలకొలది ద్రవ్యముగు నేకొని చివరకు మాటదక్కదు. దాదులపాలు వారి నీచగుణములనే గల్గించును. వారి మేహరోగములు వీరికి అంటుటయేగాక, పెద్దవారైనతర్వాత తలిదండ్రులమాట వినరు యీకారణముచేతనే గాబోలు కృతయుగంలో "స్వమాతాక్షీరముత్తమం" అని చరకాచార్యులవారు చెప్పినట్లు తల్లిచనుపాలే పిల్లలను ఆరోగ్యవంతులగను, తలిదండ్రులనుబోలిన వినయగుణ సంపన్నులగను, చిరాయుష్మంతులగను, జేయును మా స్తన్యవర్ధని 1 మాసం సేవించినచో పాలులేనివారికి సంవృద్ధిగా పాలుగల్గి వారి శిశువునకేగాకుండా మరొకరికి యివ్వగల్గినన్ని పాలు వృద్ధియగును. శిశువుకు ఆరోగ్యము తల్లికి పయోధరకాఠిన్యము బింకముగల్గించి నూతనయౌవ్వనము, పుష్టి, శరీరఛ్ఛాయ గల్గించును. 3 రోజులలో పాలపరీక్ష తెలియును తియ్యనిరుచిగలమందు. స్తన్యమిచ్చుటచే తల్లియౌవ్వనంపోవునని భయపడ నవసరంలేదు అది భర్తీచేయుటకే యీమందు పుట్టబడినది. వెలడబ్బి రు 5 వి. పి. 0-8-0

డాక్టర్ రత్నంబ్రదర్సు మెడికల్ హాల్
౨౫౬ బి. మలకపేట హైద్రాబాదు

మీ సతీసుత లకు
సహాయహస్తము.

ఋతుసంబంధమైనదోషములను
బాగ్రదోలి ఆరోగ్య జీవనమును
ప్రసాదింపగల ఔషధరాజము

లోధ్ర

Lodhra
UTERINE TONIC
A BOON TO WOMEN

గర్భాశయ రోగము
లను నిర్మూలన
మొనరించి సత్సం
తానమునకుమార్గము
చూపునది.

లోధ్ర

కేసరి కుటీరం
ఎగ్మూరు
మద్రాసు

బలపపురాతి సున్నము

దీనియొక్క ప్రఖ్యాతి దాని మంచితనమనే అద్దములో కానవగును.

బలపపురాతి సున్నముచే నేయబడినకప్పు తక్కువలోతక్కువ నూరుసంవత్సరంలు చౌకపడును.

ఘట్టితనము మరియు కట్టడపు సౌకర్యములలో నూరురెట్లుయెక్కువ.

మా గోదాములో చూచి పరీక్షించుకొనవచ్చును.

1 కప్పుమీద నీళ్ళు నిలిపి చూడుడు. 2 బరువు వేసి చూడుడు.

హైదరాబాదు మార్బుల్ వర్క్సు

Saba & Co. హైదరాబాదు దక్కన్

వరంగల్లులో ఇంటిపన్ను, వెలుతురుపన్ను హెచ్చింపు

హైదరాబాదు; తీరు ౨౩:— వరంగల్లునగరపు పురపాలకసంఘమువారు తీసి కొనుచున్న రోషణిపట్టీ, ఇంటిపట్టి ౦-౦-౬-ల చొప్పున తీసుకొనుచుండిరి. కాని ఇటీవలనే మరిమూడు పాయీలు హెచ్చించి ౦-౦-౯-ల చొప్పున ౧౩౪౭ అజారునుండి తీసికొనబడుట కు ప్రధానామాత్యులవారు అంగీకరించిరి.

బిచ్చగాండ్ర అరెస్టు

హైదరాబాదు; తీరు ౨౫:— అఫ్జల్ గంజు సమితికి జెందిన పోలీసువారు ౫౦-౬౦ మందిబిచ్చగాండ్రను అరెస్టుచేసి నగరపోలీసుశాఖలో అప్పగించిరి.

హైద్రాబాదు విమానాశ్రయము

హైద్రాబాదు; తీరు ౨౫:— విరోక్లబ్బు గ్రౌండుఇంజనీర్లయగు మిస్టర్ దటాప్లేట్లుమరియు మిస్టర్ గోడిగార్లకు జర్మని పద్ధతిన గృహములునిర్మించి యివ్వబడినది.

జిల్లాలలో లాండింగుగ్రౌండు (విమానము లుదిగుస్థలము) సమకూర్చుటకు ఏర్పాటుచేయు చున్నారు. ప్రప్రథమమున ఔరంగాబాదు, ఎల్లోరా, అజంటా, గుల్బర్గా, రాయచూరు, బీదరు, మహబూబునగరము, వరంగల్లులో లేండింగుగ్రౌండులో సిద్ధముచేయుదురు. ప్రతిరోజు విమానముపై టప్పాలుమరియు ప్రయాణీకులను ఔరంగాబాదునకు తీసికొనివెళ్లుదురు. మిగత చోట్లకు వారమునకొకపర్యాయము టప్పామరియు ప్రయాణీకులను తీసికొనివెళ్లుచుందురు. ఈకార్య నిర్వహణమునకుగాను ఇంకొకవిమానమును క్రయముచేయుటకు ఆలోచించుచున్నారు.

సభాకంపెని యజమానిపై అభియోగము

హైద్రాబాదు; తీరు ౨౬:— సభాకంపెని యజమానియగు ఖాజీదావూదుహుసేన్ గారు ౪౦ మందిని వెంటనిడుకొని పోయి దోమలగూడెము (హైద్రాబాదుహుసేన్‌సాగరు కట్టదిగర గ్రామము) వద్ద కట్టపై పాతబడిన గ్లోకూస్ బిస్కెట్టు, మరియు రోజ్ బిస్కెట్టు ప్రకటనబోర్డును లాగివేయప్రయత్నించుచుండెను. ఇంతలో ఆబోర్డుల సంబంధించినవారు (బిస్కెట్టుఫ్యాక్టరీవారు) వచ్చి, అస్థలము తాము బాడుగకు తీసికొంటిమనియు, లాగవేయించుటకు హక్కులేదనియు చెప్పిరి. అంత సభాయజమాని అతనినికొట్టి, చంపివేయుదునని బెదరించెను. అందు చేవారికి కలిగిన అవమానము, ప్రాణభీతి, వ్యాపారనష్టమునకు సహించలేక హైద్రాబాదు నగరపోలీసు మూడవన్యాయస్థానమున చార్జీపెట్టిరి. వీరిపక్షమున ముగ్గురుసాక్షుల నివేదించిరి. ఈఅభియోగము నవాబు సర్దారుజంగుబహద్దరుగారి సముఖమున విచారణ చేయబడుటకు నిర్ణయమైయున్నది.

నిర్మాణములు

ఈదిగువ నిర్మాణములు చేయబడుటకు ప్రభువుగారు ఆజ్ఞాపించిరి:—

౧. వరంగల్లు జిల్లాలోచేరిన తల్లారడగ్రామమునుండి సరిపురముగ్రామమువరకు రోడ్డునిర్మించుటకు రూ ౨౩౫౦౦౦లును, ౨. నిజామాబాదు జిల్లాలోచేరిన కామారెడ్డి—సిరిసిల్లరోడ్డు భాగములో మెటల్ అందాజీకై రూ ౬౧౦౦౦లును, ఫర్భనిజిల్లాలోని జంతుమూర్—ఓండారోడ్డు నిర్మాణమునకై రూ ౪౯౨౦౦లును, ౪. మహబూబునగరము జిల్లాలోని వాగర్కర్నూలు—హైద్రాబాదురోడ్డుపై మెటల్ అందాజీకై రు ౨౯౯౦౦౦లును ౫. మెదకుజిల్లాలోని మెదకు—హైద్రాబాదురోడ్డు (నర్సాపూరు, గమ్మానుమీదుగా) పై మెటల్ అందాజీకై రు ౧౧౦౦౦౦లును, ౬. నిజామాజిల్లాలోని జగత్యాలు ఆర్మూరురోడ్డు మెటల్అందాజీకై రు ౯౯౦౦౦లును అంగీకరించబడెను.

విమానసౌకర్యము

తాతాకంపెనివారి విమానము కరాచీనుండి, మదరాసునకు ఒకదినములో చేరునట్లును, ఇదేవిమానము సాయంత్రము ౪ గంటలవరకు హైద్రాబాదు (బేగంపేట)కు చేరునట్లును, మద్రాసునుండి కరాచీకివెళ్లువిమానము ఉదయం ఎనిమిదిగంటలకు చేరునట్లును తెలియుచున్నది.

* * *

హైద్రాబాదు విరోక్లబ్బు మనాపర్‌యగు మిస్టర్ గస్పర్ గారు మరియు గ్రౌండుఇంజనీర్లగు మిస్టర్ దటాప్లేటు మరియు మిస్టర్ గోడిగార్ల ఉద్యోగకాలములో మరినాల్గుసంవత్సరములు హెచ్చించిరి.

లక్ష్మీ

ముందునకు నడచుచున్నది.

వాల్యుయేషన్ ఫలితములు

30 ఏప్రియల్ 1936 కు ఆఖరగు 4 సంవత్సరముల అంతమందు

తెలియజేయబడిన **బోనసు**

పూర్తిజీవితమునకు రు 20 వెయ్యికిసం॥ రమునకు

ఎండోమెంటు రు 16 " "

వ్యాపారము 8,00,00,000 లకు మించినది

నిధి 90,00,000 లకు మించినది.

మ. ఘ. వ. నైజాం రాష్ట్రమునకు

చీఫుఏజంట్లు కావలయును-

దరఖాస్తులు పంపుడు.

లక్ష్మీయిన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్

బ్రాంచి:— ఫోర్టు, బొంబాయి.

కావలెను

ఈరాష్ట్రపు జిల్లాలలో ఒకయిన్‌స్పెక్టరు నెల1కి బి. జి. రుప్య. 100/-మీదను ఆసి. ఇన్‌స్పెక్టరు బి. జి. 50/ మీదను కావలయును. ప్రతితాలూకాకు ఏజంట్లు మంచి కమీషన్‌పద్ధతిమీద కావలయును. పూర్తివివరములు అనుభవము తెలియజేయుచు యీ(క్రిం)దివారికి వ్రాయుడు.

బ్రాంచి సెక్రటరీ

భారత్ యిన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్,

పబ్లిక్ గార్డన్‌రోడ్డు హైదరాబాదు-దక్కన్.

టెలిగ్రాం "భారత్" ఫోను నెం. 827

కలరా కలరా

భయములేదు భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలదు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపుబ్బరములు అజీర్ణము వాంతులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులుకట్టుకొనును. చేతులు మావిక్టర్ డ్రాప్సును ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రములొసగియున్నారు. కలరావ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్స్ ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు. మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ యేజంట్లు: విక్టర్ అండు కో

పెద్దగిడియారం హైద్రాబాద్ దక్కన్.

దవాఖాన, విక్టర్ అండుకో

సుల్తానుబజారు.

వచ్చియున్నది.

స్థాపితము 1884 స్వర్ణోత్సవము 1934

మైసూరు మహారాజా గారి కృపా పోషితులు

గుబ్బి శ్రీచెన్న బసవేశ్వరస్వామి సంగీతమండలి. రిజిష్టర్డు మైసూరు

హైదరాబాదు పుత్లిబావిడి సమీపమున వారి స్వంత ధనలక్ష్మి థియేటరులో

రాజాబహద్దూర్ వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. హైదరాబాదు స్పెషల్ ఆఫీసరుగారి అధ్యక్షతక్రింద

1937 సం॥ 8జూన్ మంగళవారమునుండి 17జూన్ గురువారము వఱకు

కురుక్షేత్ర లేక భగవద్గీత

(కన్నడములో)

ప్రతిదినము9-30 ఘంటలకు ప్రారంభింపబడును


శ్రీకృష్ణ సంధానము నుంచి ధర్మరాజు పట్టాభిషేకము వరకు చూపించబడును

ఈ కంపెనీలో సువర్ణ రథము ఏనుగలు గుఱ్ఱములు చాల ధన ప్రయాసా వ్యయముచే సిద్ధపరచిన మనోహరమైన నవీనమయిన సీనులు. విద్యుత్ యంత్రములచే తయారు చేయబడినవి కూడ కలవు. హైద్రాబాదులో ప్రథమపర్యాయ ప్రదర్శనము. ఇంకను యితర ప్రఖ్యాతిగాంచిన నాటకములు.

అందరి ప్రోత్సాహము కావలయును

యస్. పి. నరసింహమూర్తి ఎం. ఏ., మేనేజర్

వినోద రత్నాకర జి. హెచ్. వీరన్న హాస్యకళానిధి ప్రొప్రైటర్.



గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ ర జ్యేష్ఠశు॥ ౬

సోమవారము

"బారుబర్దారీపట్టీ"

గతగురువారమునాటి సంచికలో "దేశముఖు" గారు వరంగల్లులో రోడ్లపై "బారుబర్దారీపట్టీ" వసూలు క్రమములో రైతులకు అనేకవిధములగలుగుచున్న చిక్కులను విపులముగా పేర్కొని యున్నారు. అక్కడి పురపాలక సంఘము వారిచే వసూలు చేయబడు సవారీపట్టీ విషయములో ఎట్టి చిక్కులును చెప్పబడలేదు. బండిలోని బరువుకై వసూలుచేయవలసిన పన్నుక్రింద బండిలో మొత్తముగా కూర్చుండుటకై వేసిన చొప్పకట్టను గుంజించి కూడ బారుబర్దారీపట్టీ వసూలు చేయుటయు, ప్రభుత్వమువారు ఈ పన్ను తగులకుండ మాఫీచేసిన సందర్భములోను, ఆపన్ను ఏహద్దులలోపల మాత్రమే వసూలు చేయదగునో ఆహద్దులకంటె వెలుపలను బారుబర్దారీ చిక్కులు తప్పకుండుటయు జరుగుచున్నట్లు చెప్పుచున్నారు. ఈపన్ను వసూలు చేయు అధికారము గుత్తేదారుకు వేలములో విక్రయించబడియున్నది. గుత్తేదారుయొక్క ధనాశచే ఇంత అక్రమములు జరుగుచున్నట్లు ఊహించవలసియున్నది. లేనిచో కేవలము పురపాలక సంఘమువారి సొంత అధికారములోనున్న సవారీపట్టీవిషయమై ఇంతఆక్షేపణ రారాదా?

ఒకప్పుడు భూమిపన్నువసూలు అధికారముకూడ గుత్తేదారులకు విక్రయించబడుచుండెడిది. కాని దానివలన ప్రజలకు చాలనష్టముగలుగుటయు, రాష్ట్రములో అశాంతి ఏర్పడుటయు మున్నగుదోషములున్నవని తెలిసియే ఆపద్ధతి వదలివేయబడెను. కాని ఇప్పటికిని కొన్నిపన్నుల నింకను గుత్తేదారులకువిక్రయించు ఆచారముపోలేదు. హైదరాబాదు నగరమందే వీధులలో కూరగాయలు మున్నగు చిల్లరవస్తువులను అమ్ముకొనువారలవద్ద పన్ను గుత్తేదారులచే వసూలుచేయబడుచున్నది. ఇట్టి చిన్నచిన్న స్థానికములగు పన్నులవిషయములోగూడ గుత్తేదారులకు వసూలుఅధికారమును వేలమువేయుపద్ధతి త్వరగా తీసివేయబడవలెను. నాగరక కాలములో మధ్యయుగమునాటి లక్షణములున్నట్లు ప్రజలు బాధలుపడుచుండుట్లరాజ్యముయొక్క ప్రతిష్ఠకు గొప్పలోపము.

అట్లు గుత్తేదారులను తొలగించవలయునన్న రాష్ట్రమంతటను ప్రజలకు బాధ్యతవహించగల స్థానిక స్వపరిపాలనసంస్థలను ప్రజలచే ఎన్నుకొనబడు పద్ధతిపైఏర్పరచి, అట్టిస్థానికములగు పన్నుల వసూలుఅధికారమును మాత్రమేగాక, వినియోగాధికారమునుగూడ అట్టిశాసనబద్ధములగు సంస్థలకు అప్పగించవలెను. దానివలన అట్టిపన్నుల వసూళ్ళలో అక్రమములు చాలవరకు తగ్గుటయేగాక స్థానికప్రజల అభివృద్ధికి నలయు యితర సౌకర్యములేర్పడుటయు, ప్రభుత్వము వారికిని పరిపాలనభారములో కొంత తగ్గుటయు సిద్ధించును. ప్రజలు కష్టపడి సంపాదించిన ధనము ప్రజలకు బాధ్యుడు కాని గుత్తేదారు హస్తగతమగుటకంటె ప్రజలచేతనే ఎన్నుకొనబడి, వారల క్షేమాభివృద్ధులకు బాధ్యతవహించు శాసనబద్ధములైన స్థానిక స్వపరిపాలన సంస్థలవద్దనుండి ప్రజలకు ఉపయోగించు చుండుటయే ప్రజల కిష్టమైనది.

కీ॥ శే॥ సన్నిధానం లక్ష్మీనరసయ్యగారు

సన్నిధానం లక్ష్మీనరసయ్యగారి మరణముచే తెలంగాణమున సంఘలోపములను సంస్కరించుటకై మహోత్సాహముతో కృషిచేయు ఒక సంఘసేవకుడు నష్టమైనట్లైనది. లక్ష్మీనరసయ్యగారు సనాతన వైదిక కుటుంబములోపుట్టియు ధర్మాభిమానులగుటచే, వివాహోపనయనాది కర్మలను చేయించుటకు దుర్భరములైన పన్నులవలె ఫీజులను విధించు కేవలము ధనాశాపరులగు వైదికులవలన బీదకుటుంబములకు కష్టములులేకుండ, తాము స్వయముగ తక్కువ ప్రతిఫలము తీసుకొని కార్యములు నెరవేర్చుచుండెడివారు. వితంతువివాహములు ఒకపక్ష పౌరోహితులచే దూషితములై వేదబాహ్యములు చేయబడుచుండ, సన్నిధానంలక్ష్మీనరసయ్యగారు ఉత్సాహముతో వాటిని సమంత్రముగ జర్గించుటకు తోడ్పడి బాలవితంతువుల కష్టములను కాపాడిరి. ప్రతి ఆంధ్రమహాసభలోను వీరు పాల్గొనుటయేగాక, ఆంధ్రోద్యమనిధికి తాము చేయించు వివాహాది కార్యసందర్భములలో విరాళములను వసూలుచేసి తెచ్చి సమర్పించుచుండెడివారు. అస్పృశ్యతానివారణవిషయములోకూడ వారు శ్రద్ధవహించి, కొన్నిచోట్ల హరిజనులకు సౌకర్యముల గల్గించిరి. రెండవ ఆంధ్రమహాసభలో పాల్గొనినందుకు వీరలు సనాతన కక్షీయులచే వెలివేయబడినను, ఏమాత్రము నిరుత్సాహపడక తాము నమ్మినధర్మమును నెరవేర్చుచుండిరి. నిజముగా పరోపకారమునందు సంతోషముపొందు ఇట్టిబ్రాహ్మణోత్తములరుదు. వీరు కీర్తిశేషులగుటచే ఏర్పడినఖాళీ భర్తీయగునంతవరకుగూడనూకు నమ్మకము లేదు.

కన్యా గురుకులము
(బేగముపేట-దక్షిణ హైదరాబాదు)

వార్షికోత్సవము

(విలేఖరి)

ఋషి దయానందుడు నిర్ణయించిన నియమానుసారము స్త్రీలలో శిక్షణమును ప్రచారము చేయుటలో కృషిసలుపుచున్న సంస్థయిది ఒక్కటే. పట్టణమునకు దూరముగ ప్రశాంత వాతావరణమునందు దీనిఆశ్రమమున్నది. ఈఆశ్రమమునందు అగ్రసిచవర్ణభేదములు పాటింపక కన్యలు వైదిక శిక్షణమును బడయుచున్నారు.

ప్రతిసంవత్సరమువలె ఈసంవత్సరమును ఈసంస్థయొక్క వార్షికోత్సవము మిక్కిలి వైభవముగా జరుపబడినది. ప్రతిదినము ప్రాతఃకాలమున హవనము, భజన, ఆర్యవిద్వాంసులఉపదేశములు జరుపబడినవి. ఈసందర్భమున ఆచార్య దేవేంద్రనాధ్ శాస్త్రిగారు, శివశర్మగారు, పండిత సోమనాధరావుగారు, శ్రీ ముకుందరాముగారు (భజనోపదేశకులు) విచ్చేసియుండిరి ౧౯-౪-౩౭ మరియు ౨౦-౪-౩౭సాయంకాలములలో పైనపేర్కొనినవిద్వాంసులు స్త్రీశిక్షణముయొక్క మహాత్మ్యముపైనను స్త్రీశిక్షణమునకు సంబంధించిన తదితర విషయములపైనను ఉపన్యాసములు జరిగెను.

వీనితోపాటు గురుకుల బ్రహ్మచారిణులు హిందీసంస్కృతభాషలలో ఉపన్యాసములొసంగిరి-ఆశ్రమకన్యలు స్త్రీలు అబలలుకాదని నిరూపించిరి. వీరువేదమంత్రములను మధుర స్వరమున ఉచ్చారణము చేయుటయేగాక వానికి, మంచివ్యాఖ్యానమునుగూడా చేసిరి. జనులు తమబాలబాలికలకు ఏదైనా వైదిక సంస్థయందే శిక్షణము నిప్పించవలెననియు అప్పుడే వారు కృష్ణభీమాదులవంటి సంతానమునకు మాతలు కాగలరనియు, అట్టి సంతానముకలవనే భారతమాత ఉన్నతస్థితిని పొందునవియు వారు తమఉపన్యాసములలో ప్రబోధించిరి.

ఆకన్యలే శారీరకవ్యాయామక్రీడలనుగూడా ప్రదర్శించిరి, లాఠీ, కత్తి, జంబియా మొదలగు వానితో చమత్కారములైనపనులను, యోగాసనములను ప్రదర్శించిరి. ఈ క్రీడల సమయములలో బాలికలుచూపిన నిర్భయతకు గాంచినపుడు ఆశ్చర్యముకలుగుచుండెను. ధనుర్విద్యాప్రయోగములనుగూడా చూపిరి. అమ్ములతో సన్నదారము తెగగొట్టుట కేవలము శబ్దమువిని అస్త్రమును గురిపెట్టి బాణమువదలుట, బాణముతో దీపప్రజ్యోతిని ఆర్పివేయుట మొదలగుకఠినములైనప్రయోగములను జయవంతముగా ప్రదర్శించిరి. కుమారీసుశీలాదేవి బాలకు సమాధి మొదలగు అద్భుతప్రయోగములను చూపెను- భూమిలోతవను తానుపూడ్చుకొనుట, హృదయచలనమును నాడివడికనుఆపియుంచుట అందుపేర్కొనదగినవి. మెడతో ఇనుపఖడ్డీనివంచుట మొదలగు కఠినతరమగుపనులుగూడా చూపబడెను. ౨౧-౪-౩౭వాడు కేవలము స్త్రీలలో ప్రచారముచేయు, యేర్పాట్లు జరుపబడెను-ఇట్టి ప్రచారమునకు ఒకప్రత్యేకవిశిష్టత యేర్పడెనని చెప్పవచ్చును. వేలసంఖ్యలో స్త్రీలు నాడుపాల్గొనిరి-ఈసభలో గొప్పకుటుంబములోని మహిళామణులెందరో ఉపన్యాసముల నొసంగిరి-వారివలన స్త్రీలలో మంచిప్రబోధము కలిగెను.

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

ఇదివరలో ప్రకటింపబడినట్లు ౯-౬-౩౭ తేదీ బుధవారం సాయంకాలము ౭ ఘంటలకు హిందూస్థానీగానము శ్రీశ్రీ రాజాబహద్దరువెంకటరామారెడ్డి ఓ.బి.ఇ.గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. ఆసందర్భమున నిలయపుమందిరవిస్తారణనిధినిగురించి, కార్యదర్శిగారును, శ్రీ మాడపాటి హనుమంతరావుగారును, సభ్యులకు విజ్ఞప్తిగావించిరి. శ్రీఅక్కినేపల్లి జానకిరామరావుగారు, ఉపాధ్యక్షులు, పై విషయముపైమాట్లాడుచు, అధ్యక్షులైన శ్రీశ్రీ రాజానాయని వెంకటరంగారావుబహద్దరువారియొక్కయు ఉపాధ్యక్షులగు శ్రీ పింగిలిలోగండరామారెడ్డిగారియొక్కయు, ఆంధ్రమహాశయులయొక్కయు సహాయముచే, యీకార్యమును శీఘ్రజయప్రదముగ కొనసాగించగలమని వాక్రుచ్చిరి.

సభాధ్యక్షులు శ్రీవెంకటరామరెడ్డి ఓ.బి.ఇ గారు, నిలయము చేయుచున్న సేవను అభినందించి మందిర విస్తారణముయొక్క ఆవశ్యకతను సూచించిరి, ఈకార్యమునకు, తామునాయకత్వమువహించుచు, మందిర విస్తారణనిధికి, నూరురూపాయలు విరాళమును, యిచ్చుటకు, వాగ్దత్తము చేసిరి. ఇదిగాక, మందిర విస్తారణనిధికై, యీక్రిందివాగ్దత్తములను కార్యదర్శిగారు చదివి, వినిపించిరి.

డాక్టరు జి.యస్. మేలుకోటెగారు	రు. ౧౦౧
,, పి.వి. రమణయ్యగారు	౫౦
శ్రీ ఇల్లిందల సీతారామరావుగారు	౫౦

౧౧ వ పేజీ చూడుడు

పీలాఖానా వైశ్యులలో మనస్తాపములు

తాత్కాలిక ఆర్యవైశ్య సంఘాధ్యక్షునకు శాంతింపజేయుట

ధాతనామసంవత్సర వైశాఖబ॥౩౦ మంగళవారంసాయం॥ తిమారుగంటలకు పీలుఖానాలం నేయదేవాలయమందు ఆర్యవైశ్య తాత్కాలికసంఘపక్షమున శ్రీయుత తేలుకుంట వెంకటేశ్వరరావు హైకోర్టు వకీలుగారి అధ్యక్షతక్రింద సభజరుపబడినది-బ్రహ్మశ్రీ అద్దూరిసీతారామశాస్త్రిగారు విద్యావైజ్ఞానికాభివృద్ధిని గూర్చి ఉపన్యసించిరి. శ్రీయుత బిజ్జాలచినవీరయ్యగుప్తగారు వైశ్యసంఘములోవున్నలోపములను, దుర్వ్యయములను పాత్రాపాత్రల విచారణలేకుండచేయుదానములను, యిందువలన గలుగుచుండినఅవమానములను సద్యస్కాలమున పీలుఖానాయందుకలిగిన మనస్పర్థలు మొదలగునవి చెప్పుచు ఇకనైనను మనముజాగ్రతపడి ధిత్రాన్వేషణము చేయుచుండువారికి తావొసంగగూడదనిరి-వీరిఉపన్యాసము హాస్యపూరితమైయుండెను కల్వకుంటచెంద్రసేనగుప్త, యేలూరు దుర్గాసులుగారలు. నిజాంప్రభుత్వమువారు అనేకవ్యయప్రయాసలకోర్చి విద్యాసంస్థల నేర్పరచినప్పటికిని, మనవారుదానిని గ్రహించక, తమపిల్లల నంపించకపోవుట శోచనీయమనిరి. సంఘము బాగుపడవలయునంటే విద్య ఐకమత్యము కావలెననియు, యీకార్యము నెరవేరగలందులకు వసతిగృహమేముఖ్యమనియు, వసతిగృహములేనిది నాప్రాంతముల వారు యేకరమఖము కారనియు, దీనికొరకు యేశడ్డివాసలునో చూచి యింతవసతిగృహము నిర్మించగలమా అని భీతిల్ల అవసరములేదనియు, దానిని మొదట ఒకకిరాయగృహమందే స్థాపించ దినదినాభివృద్ధిగలిగినదనియు. హైదరాబాదు, సికింద్రాబాదులలో ధనవంతులుండి ఒకవసతిగృహములేకపోవుట చాలవిచారమనియు, యిప్పుడిప్పుడే సంకల్పించుకొనిన హిందూ బాలికల వసతిగృహము చాతుర్వర్ణులకొరకు శ్రీ గుతినడింపల్లిసుందరమ్మ, వరలక్ష్మమ్మగార్లచే స్థాపింపబడుచున్నదనియు, వైశ్యులు సంకల్పించినచో గొప్ప విషయముకాదనియు, వట్టి సమావేశములతో మాటలతో పోకుండ కార్యమునడిగవలసినదవయమనియునుడివిరి. తదనంతరము అధ్యక్షులవారువిమర్శించుచు పీలుఖానాలో జరిగినమనస్తాపములు, వ్యక్తిపక్షమునగాని. సంఘపక్షమునగాదనియు, యెవరును చూడమనస్పర్థలు కలిగించుకొనగూడదనియు. ఐకమత్యముతో మెలగవలెననియు యెవరువ్రాసిన వ్రాతలైనచూచి సత్యాసత్యములను విమర్శించుకొని మంచిని అవలంబించుకొనవలయును గాని ద్వేషములుపెంచుకొనుట మంచిదికాదనియునుడివిరి. తదనంతరము శ్రీయుతవేలూరివీరభద్రయ్య కార్యదర్శిగారు మనసర్కారువారికిని, ఆజ్ఞకోరగనే ఆజ్ఞనొసంగిన కొత్వాలుగారికిని కృతజ్ఞతావందనములర్పించిరి.

స్పెయినులో యుద్ధము

స్పెయినులో ఆ శేకపట్టణములమీద విద్రోహుల విమానములనుండి బాంబులు పడవేసిరి.

వలెన్సియా, జూను ౧౨

అతకాంటినగరమువద్ద ఒక సబ్ మెరైను ఒక డిస్ట్రాయరును స్పెయిను నావను ఎదిరించి అందున్న వారిని చిన్న పడవలపై పంపి శత్రు నావలు ముంచి వేసెను—

బిల్బావ్, జూను ౬

బిల్బావారంగమున తిరుగుబాటుదారులు స్వాధీనమునందున్న లెమోనాకొండను కొన్ని దినములక్రితము బాస్కుసైనికులు స్వాధీనపరచుకొనియుండిరి— నేడు తిరుగుబాటుదారులు విమానములతోను టాంకులతోను ఈకొండల మీదనున్న బాస్కు—సైనికుల నెదిరించిరి— బాస్కు—సైనికులు పట్టుదలతోను ధైర్యముగా పోరాటముసలిపిరి గాని తుదకు ఓడిపోయిరి— టాంకులను ఎదిరించుటకు తగుసాధనములు లేనందువల్లనే బాస్కు—సైనికులు ఓడిపోయిరని చెప్పవచ్చును—

అతివ స్వాతంత్ర్యమునందున్న బాస్కు—సైనికులను విద్రోహులు రాజాసునాడు ఓడించిరని యీయో బాస్కు—సైనికులు అరువగారి మనువద్ద నిలుచుకొనిపోయిరనియును తెలిసినది—

కషారియాష్ అను పేరుగల విద్రోహుల యుద్ధనౌక ఆడోజా కార్సెలోనాకు ఉత్తరమునను వున్న సముద్రతీర పట్టణములమీద ఫిరంగులు కాల్చినవి—

వాలెన్సియా సౌకోర్యముమీద విద్రోహ విమానములు బాంబులు పడవేసినవి—

ఒక చిన్నరగంటసేపు విద్రోహవిమానములు మాడ్రిడుపట్టణముపై బాంబులు పడవేసినవి. సుమారు ౪౦౦ బాంబులు పూరిలో నానాస్థానములపడినవట—

యెవరివో రెండు యుద్ధనౌకలు జూనునాలవ తేదిన ప్యాటాలోను, కొన్నిరోజులయంటువద్దనువుండు తతష్ఫిన్నకాదళములు పైనౌకలమీదఫిరంగులు ప్రేల్చినవి—నౌకలలో దీపములన్నియు చల్లారచియుండినందువలన అవియెవరివో గుర్తుపట్టుటకు సాధ్యముకాలేదు—

జూను ౭వ నాడు సైనికకేంద్రములుకాని నగరములపై విమానములనుండి బాంబులనువేయుటనుగురించి స్పెయిను యుద్ధశాఖమంత్రి ప్రీటో గారు విదేశవైమానికుల దారుణకృత్యములకు ఇంకను దారుణముగు ప్రతిక్రియలతో ప్రత్యుత్తరమివ్వవలసియుండునని ప్రకటించినారు

విద్రోహుల రాజ్యపరిపాలన

సెంటుజానుడీలజ్ జూను ౭

విద్రోహులవశమైన స్పెయినుభాగములపరిపాలనము జరుప ఒకమంత్రివర్గము నేర్పఱచుట అవసరమని కొన్ని విదేశ రాజ్యములు జనరలు ఫ్రాంకోగారిని ఒత్తిడి చేయుచున్నవి— జనరలు మోలాగారిని ప్రధానమంత్రిగనియమించి వారినే మంత్రివర్గము నేర్పరుపవలయునని కోరుటకు ఫ్రాంకోగారుద్దేశించియుండిరి— కాని మోలా గారు మరణించుటచే మంత్రివర్గము నేర్పరచు ఆలోచనలు తాత్కాలికముగ విరమింపబడినవి—

స్పెయినుయుద్ధములో విదేశ యుద్ధనావల సంరక్షణాలోచనలు

లండన్, జూను ౭

అంతర్జాతీయ తటస్థ్యసంఘము వారి యాజమాన్యమున స్పెయిను సముద్రప్రాంత్యములందు కాపలా కాయుచున్న విదేశ యుద్ధ సంరక్షణవిషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు సూచనలను తయారుచేసి ఇటలీ, జర్మనీ ప్రభుత్వములకును, ఇతర తటస్థరాజ్యములకు పంపియున్నారు విదేశ యుద్ధనావలు కాపలా కాయు ప్రాంతములను నిర్ణయించి ఆప్రాంతములను స్పెయినులో యుద్ధము చేయుచున్న రెండుపక్షములవారు తటస్థప్రాంతములుగ పరిగణింపవలయుననుట బ్రిటిషు ప్రభుత్వమువారి ప్రధానసూచన ఇందులకువిరుద్ధముగ రెండు పక్షములవారిలో ఎవరైనను విదేశయుద్ధనావలకు అపాయముకలుగువిధమున ప్రవర్తించినచో బ్రిటను, ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీదేశముల నావికదళాధికారులుకలిసి ప్రతిక్రియాలోచనలొనర్పవలయునని బ్రిటిషుప్రభుత్వము వారు సూచించియున్నారు— ఇవి చర్చలు సలుపుటకు ఆధారముగమాత్రమే గావింపఁబడినవనియు చెప్పినారు.

బ్రిటిషుసూచనను రషియాప్రభుత్వమువారు అంగీకరించుటలేదని తెలియుచున్నది— ఈసూచన జర్మనికెంతయో అనుకూలముగనున్నదని రషియాప్రభుత్వము వారు అభిప్రాయపడుచున్నారు

జూను ౯వ తేదిగారిస్ ఇటలీవిదేశాంగమంత్రి కౌంటుశియానో గారు బ్రిటనుప్రతినిధి సర్ ఈ రిక్ డ్రమ్మండు గారికి ఇటలీప్రభుత్వమువారి ప్రత్యుత్తరము అందజేసిరి— స్పెయినుసముద్రప్రాంతములందు తటస్థప్రదేశవిస్తీర్ణము అధికముచేయుటనుగురించియు, విదేశనావలసంరక్షణవిషయమై పూచియిచ్చువిషయమునుగురించియు, బ్రిటనుసూచనలను ఇటలీప్రభుత్వమువారు అంగీకరించిరి— కాని ఇటలీ జర్మనీ ఫ్రాన్సు బ్రిటనుదేశముల నావికాధికారులుకలిసి ప్రతిక్రియాలోచనలు సలుపవలయుననుసూచనను ఇటలీప్రభుత్వమువారు అంగీకరించుటలేదని వెంటనే తగుప్రతిక్రియలు సలుపుట అవసరమగునని సూచించిరట—

రాయబారములు జరుపుటకు ఈసూచనలు ఆధారముగ నుండునని జర్మని ప్రభుత్వవారు అభిప్రాయపడుచున్నారు "విదేశయుద్ధనావలకు అపాయముకలుగునట్లుగ ఎవరైనను ప్రవర్తించినచో, యితరదేశముల యుద్ధనావల అధికారులతో సంప్రదించకయే తగుప్రతిక్రియలను సలుపుటకు సంపూర్ణాధికారములుండవలెను—" అని వ్రాయిబ్బిన ట్లున్నది—

స్పెయిను రాయబారి ఆక్షేపణ


జూనువ నాడు లండనునందలి స్పెయిను రాయబారి బ్రిటను విదేశాంగశాఖా ప్రధానోద్యోగియగు సర్ రాబర్టు వాన్సిటార్టుగారినిసందర్శించి ఇటలీజర్మనీ యుద్ధనావలు కాపలా సీమలందు పాల్గొనుచున్నందువల్ల ఏర్పడుచున్న ఇబ్బందులు వివరించిరి—

తటస్థసంఘమునకు స్పెయినుసందేశము

వలెన్సియా, జూను ౭

జర్మనీయుద్ధనావలు అల్మీరనగరముపై ఫిరంగిగుండ్లను ప్రేల్చినవనియు, దానివలన తమకుగలిగిననష్టమునకు పరిహారముకోరు హక్కు స్పెయినుప్రభుత్వము వారికున్నదని తెలుపుచు స్పెయినుప్రభుత్వము అంతర్జాతీయ తాటస్థ్య సంఘమునకొక సందేశమంపిరి— తమసముద్రప్రాంతములందు యుద్ధకార్యములుజరుపుటకు తమకు సంపూర్ణాధికారమున్నదనియు, అవిధమున యుద్ధకార్యములు జరుపుసందర్భమున విదేశరాజ్యములు అడ్డుతగలవని అంతర్జాతీయ తాటస్థ్యసంఘమువారు పూచీయివ్వవలయుననియు స్పెయినుప్రభుత్వమువారుకోరుచున్నారు

ఉత్తరరంగమునందలి తిరుగుబాటుదారుల సేనలనాయకుడగు జెనరల్ మోలాగారు మరణించుటచే వారిస్థానమున జెనరలు డావిలాగారు ఈరంగమున ప్రధానసేనానిగ నియమింపబడిరి—



ఎల్లప్పుడు
ఇండియకాఫీని
త్రాగుము
అదిచాలరుచిగలిగినపదార్థము. మీకుచాల మంచిది. చల్లగాగాని, వేడిగాగాని
ఇండికాఫిహౌస్లులో యివ్వబడును.
ఆబిడ్ రోడ్డు
హైదరాబాదు-దక్కన్
Issued by the Indian Coffee Cess Committee

భారత్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

హైదరాబాదు బ్రాంచి

భారత్ యిన్సూరన్సుకంపెనీ డైరెక్టరుయిన్చార్జి సేటురంగలాల్ జాజోడియాగారు యీ నెల ౧వ తేదిన హైదరాబాదు బ్రాంచికి వచ్చుచుండగా, శికింద్రాబాదులోని యీకంపెనీయిన్స్పెక్టరులు గొప్పస్వాగతమిచ్చిరి. తరువాత హైదరాబాదుస్టేషనువద్ద యీకంపెనీబ్రాంచి సెక్రటరీయగు ఆర్-యస్-అయ్యరు గారున్ను యిన్స్పెక్టరు, మెడికల్ ఎగ్జామినర్లు, ఏజంట్లున్ను ఘనమైనస్వాగతమిచ్చి, పూలమాలలతో అలంకరించిరి. స్నాప్ ఫోటో గూడ తీయఁబడెను—

సేట్ రంగలాలుజీ గారు బ్రాంచి ఆఫీసు హైదరాబాదులో మూడురోజులుండి, చాలమందియిన్స్పెక్టర్ల ఏజంట్లతో మాట్లాడి, కంపెనీఅభివృద్ధికొరకు వారికి అమూల్యమైన సలహాలనిచ్చిరి—ఈబ్రాంచియొక్క వ్యాపారము త్వరలో అభివృద్ధిగాంచుటచూచి, యిప్పుడున్న ఆఫీసుకంటె పెద్దదిగానుండుటకు శికింద్రాబాదు జేమ్సుస్ట్రీటులో ఒకపెద్దభవనము తీసుకొనుటకు అనుజ్ఞయిచ్చిరి—వీరు ౫వతారీఖున హైదరాబాదునుండి వెళ్లిరి—   బ్రాంచిసెక్రెటరీ

నిజమైనచో నిగ్గుచేటు

నిజాంరాష్ట్రములో క్రైస్తవ మతప్రచార పద్ధతి

మహాత్మునికిలేఖ— దానినిగూర్చి మహాత్ముని యభిప్రాయము

౫ వజూను ౧౯౩౭ నాటి హరిజనపత్రిక లో గాంధిమహాత్ముడిట్లు వ్రాయుచున్నాడు

థక్కర్ బాబాగారు ఇటీవల నిజాం రాష్ట్రములో సంచారము చేయునపుడు వారికిపంపబడిన ఈక్రిందిలేఖను నాకు పంపినారు-

అరుసెలక్రింద నైజాము సంస్థానములో వరంగల్లుజిల్లాలోశౌరేపల్లిలో జరిగినవిషయము క్రైస్తవమతప్రచారకులు (మిషనరీలు) హిందువులను ముఖ్యముగా హరిజనులను కలుపుకొనుటకై అవలంబించుపద్ధతులను వర్ణించుచున్నది నిర్ణీతమైనరోజున కొన్నిదినములకు ఒక సాధుసభ జరుగుననియును, అందరును రావలెననియును, చుట్టుప్రక్క పల్లెవారలకు నోటీసులనుపంపించిరి. హిందువులందరును ముఖ్యముగా హరిజనులును తప్పకవచ్చునట్లు యత్నించిరి. ఆ తేదీని నిర్ణయింపబడినకాలమునకు క్రైస్తవమతగురువు (పాస్టరు) ౧౨ యేండ్ల వయసుగలబాలికతో అచటికివచ్చెను "మీలో నెవరైనను ఏవిధమైన జబ్బుచే బాధపడుచుండినను యీబాలిక చాటినన్నితిని కుదిర్చి భగవంతుని దర్శించుటకు సరియగుమార్గమును మీకుచూపించును." అని లేచి ఇట్లు ఉపన్యసించసాగెను

"చనిపోయిన దేవుళ్లను మీరునమ్ముచున్నారు. మీరాముడు మామూలు మనుష్యునివలెను ప్రవర్తించి మృతినొందెను కృష్ణుడు అనేక పాపకార్యములనుగూడచేసెను. మీయెదుట నున్న యీబాలికలో క్రీస్తుప్రవేశించియున్నాడు. అందువలన ఆమె తన చేతులతో మిమ్ము లను తాకినంతమాత్రముననే మీజబ్బులన్నియుకుదురును ఇదినిజమోకాదో యిపుడే మీరు తెలుసుకొనవచ్చును చనిపోయిన దేవుళ్లను మీరేలనమ్మెదరు కన్యయగు మేరీకి క్రీస్తు పుట్టెను. ముక్తిసాధనమగు బైబిలు నతడుబోధించెను. ఆతడుమృతినొందినట్లు నటించెను గాని మూడవనాడే తనశిష్యులకు ప్రత్యక్షమాయెను ప్రపంచమునందు పాపాత్ములందరిని నేను పావనులనుచేసెదను అని క్రీస్తు స్పష్టముగా చెప్పెను కావునమీరు క్రీస్తుమార్గమునే అనుసరింపుడు రోగములుకలవారు రాగి పిలువను (కొ)సు) ఎల్ల ప్పుడును ధరించవలెను, దానిఖరీదు రెండణాలు క్రీస్తుమతమే సత్యమైనది ... అని ఆమిషనరీ బోధించెను ... కొందరు రండణాలను ఆతనికిచ్చి వలువలనుకొనిరి.

ఈరీతిగా రెండుసాయంత్రములు జరిగినది మూడవసారి ... పోలీసువారుగూడవచ్చిరి "మీరు క్రీస్తుమతమునుగూర్చి బోధించుటకు మాకెట్టి అభ్యంతరమును లేదు ... భగవంతుని అవతారములైన ... హిందువులు దృఢముగా నమ్ముచున్నారో అట్టి రామకృష్ణాదులను మీరుదూషించినచో హిందువులకు ఆగ్రహముకలుగును గాన మీరట్లు చేయకూడదు" అని మందలించుకొన్నదన్ను మున్నవారు మిషనరీలను ... కొట్లాటజరుగునవిధలంచి పోలీసువారు క్రైస్తవుల నటనుండిపంపివేసిరి

ఇదినిజమైనచో మిక్కిలి అనుచితమని వేరుగాచెప్పనవసరములేదు. మిషను వారుదీనినిగూర్చి విచారణచేసి నిజస్థితిని వెల్లడింపగోరెదను. అని మహాత్ముడువ్రాసెను.

— హరిజన

ఫ్రీజిట్

FREEZITE

ఎండిన మంచు

ఇతర మంచుగడ్డకంటె ౧౫ రెట్లు ఎక్కువ చల్లదనము

1పౌండుకు 15 పౌండ్లు మామూలు బరఫుసమానము. ఈమంచుగడ్డనుమీ నోటిలోవేసికొనిగూడ చాలసేపు ఉంచుకొనగలుగుదురు. నైజాంరాష్ట్రమంతటను సప్లయిచేయబడును. ఈమంచు మామూలుమంచుకంటె 141 డిగ్రీలు ఎక్కువచల్లదనము. యిందువలన చాల తక్కువకాలములో తక్కువ ఖర్చుతో వస్తువులను చల్లబరచును.

సోడా, లెమనేడ్ మొదలగువానికై స్వచ్ఛమైన గ్యాసుపొందుటకును, పండ్లు, పాలు, వెన్న, గ్రుడ్లు మొదలగు పదార్థములు చెడిపోకుండుటకును, నీరు చల్లగానుండుటకును, కొద్దివేళలో ఐస్ క్రీం సిద్ధపరచుటకును, గదులను చల్లగా నుంచుటకును ఉపయోగింపుము.

నగదు జమానతు చెల్లించు ఏజంట్లు కావలెను.

రంగనాథ్ రాఠీ

సోల్ ఏంటు డ్రైఐస్క్రీం కార్పోరేషన్ ఆఫ్ ఇండియా

నిజాంరాష్ట్రమునకు

౧౫౫౬ నిజాంషాహిరోడ్డు మహారాజ్ ముర్లీధరుబాగు హైదరాబాదు దక్కను.

Saba & C

డోంగ్రే గారి

బాలామృతము

బలహీనమైన

బిడ్డలకు

పుష్టియున్ను,

బలమున్ను,

ఆరోగ్యము

నిచ్చును.

ZANDU

Pharmacuetical

Works Ltd., P. O. Box 5513, Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానాలు నింపబడినవి. అన్నిరకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమందంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము

జ్వరములకు బలమిచ్చు రుచిగల పానీయము. శ్వాసకోసములకు బలమిచ్చి దగ్గు, ఆయాసము, మలబద్ధము తొలగించును త్రాగుడు యొక్క అలవాటును తొలగించును,

౧౪ పౌను బిజ. రు ౨-౦-౦

౧ పౌను బి. జి. రు ౧-౯-౦

౪ పౌను బి.జి. రు ౦-౧౪-౦



ZANDU'S Malaria Mixture THE ZANDU Pharmaceutical Works Ltd BOMBAY MALARIA MIXTURE

మలేరియా మిక్స్చర్

చలివిడుపు జ్వరములకు గొప్ప నివారిణి కడుపులో జ్వరబిళ్లను పోగొట్టును. (ప్రతిఖురాకును గుణము న్నగలదని గ్యారంటీ నిచ్చును)

౧ బుడ్డి బి. జి. ౦—౧౩—౦

వి పి. ఖర్చులు ప్రత్యేకము.

కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షమును వీర్యమునువృద్ధిపరచి బలమున, ఉత్సాహమునకలుగజేయును. పథ్యములేనిమందు క్షయ మొదలగువ్యాధులకు అద్భుత నివారిణి.

౧ పౌను బి జి రు. ౫-౦-౦, ౪ పౌను బి.జి. రు-౨-౧-౦

౦|౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

సోల్ ఏజంట్లు—డి. జె. పారెఖ్ అండుకో

జుమ్మామస్జిద్ వద్ద, సికింద్రాబాదు (దక్కన్)

బ్రాంచి:—డి. జే. పారెఖ్ అండుకో.

మల్లానుబజారు, హైదరాబాదు - దక్కన్

ది హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్

అభివృద్ధి

యివ్వబడి షేర్ ధనము 30,000

(ఫర్వర్ది 1345 ఫ. నుండి) ఈరోజువరకు వ్యాపారము

	ప్రపోజల్సు	మొత్తం	ప్రీమియము ఆదాయము
వచ్చినవి	451	5,22,544	26,292 9-0
ఇచ్చినవి	272	3,40,855	18,088-8-0

మొత్తము ప్రీమియము ఆదాయము:—

మొదటి ప్రీమియము	12,919-15-0	
రిన్యూయల్	826-15-0	13,746-14-0

పెట్టుబడులు

మొదటి ప్రీమియము	25,000
ఫిక్సెడ్ డిపాజిట్లు	7,000
ఇతరములు. నగదు	3,452-15-1
	35,452-15-1

వ్యయము ప్రతిశత 50 ... మొదటిసంవత్సరము ప్రీమియముల ... ప్రతిశత 10 రిన్యూయల్ ప్రీమియముల ...

వివరములకు హెడ్డాఫీసు, ... హైదరాబాదు దక్కన్

సన్ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

జయపథమున మరియొక అడుగు

1936 సంవత్సరములో ఈకంపెనీ ప్రజాసేవయందలి మరియొకహద్దును మీరినది. ఈసంవత్సరాంతపు రిపోర్టునందలి ముఖ్యవిషయములలో గమనింపదగినదేమనగా, గత అరువదియారు సంవత్సరములలో ఈకంపెనీ పాలసీదారులకును, లాభము ననుభవించువారికిని రెండునందల ఎనుబదితొమ్మిదికోట్ల రూపాయలకు మించిన మొత్తము చెల్లించినది.

1936 యొక్క విషయములు

అమలులోనున్న భీమాలు— అమలులోనున్న భీమాలు కంపెనీయొక్క వ్యాపారాభివృద్ధిని సూచించు ముఖ్యలక్షణములు.

వడ్డీ— కంపెనీ పెట్టుబడిమీద వచ్చిన వడ్డీమొత్తము హెచ్చుచేయబడినది.

రాబడులు— కంపెనీయొక్క రాబడి 1936 లో 19 కోట్లచే హెచ్చొందింపబడి, యిప్పుడు మొత్తము రెండువందల పదమూడుకోట్లు అయినది. కంపెనీయొక్క చరిత్రలో యింతమొత్తమెన్నడును కాలేదు.

పాలసీదారులకు లాభభాగములు

పాలసీదారులు, కంపెనీకి ఎక్కువయైన భాగములు చెల్లించుటచే కలుగు అభివృద్ధియందు భాగస్వాములయ్యెదరు.

అమలులోయున్న భీమాలు డిసెంబరు 31, 1936		రు 7,60,53,39,964
చెల్లింపబడిన క్రొత్తభీమాలు		,, 60,26,48,321
ఆదాయము		,, 49,10,45,502
వ్యయము		,, 29,01,44,747
నికరాదాయము		,, 20,09,00,755

పాలసీదారులకు లాభములనుభవించువారికి చెల్లింపులు

1936 సంవత్సరములో		,, 21,20,57,937
వ్యవస్థయైనప్పటినుండి		,, 2,88,58,39,847
ఆస్థి		,, 2,13,09,68,600
బాధ్యతలు		,, 2,02,86,21,817
చెల్లింపబడిన మూలధనము (రు 54,79,452) మరియు		
భాగస్వాములయొక్క జమలోయున్న మొత్తము	రు 94,52,886	
తాకట్టులలోను, స్థిరాస్థిలోను పారుకొరకు నిలవ	,, 1,58,57,712	
అనిశ్చితమైన ఖర్చులకు నిలవ	,, 2,73,97,260	
మిగులు	,, 4,96,38,925	
		రు 10,23,46,783

రక్షణద్రవ్యము ఖాతాలలో యున్నట్లుగానే ఆదాయవ్యయపట్టికలో చేర్చబడినది. వాటిధరలు ప్రస్తుతము మార్కెటుధరలకన్న చాల తక్కువయున్నవి.

పైఅంకెలు అసలుఖరీదుకు సమముగా మార్చబడినవి.

సన్ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

హెడ్డాఫీసు—మాంట్రీల్

ఎ. కె. హోరవు

యూనిట్ ఆర్గనైజర్

2095 సుభికస్ట్రీట్,   సికిందాబాదు.

కట్టమంచి రామలింగారెడ్డిగారిపై విమర్శన శరపరంపరలు

సర్ .యస్. రాధాకృష్ణన్‌గారు ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు అధ్యక్షులుగనున్నప్పుడు సామ్యవాదమునుగూర్చియు, రష్యానుగూర్చియు అనేక గ్రంథములను తెప్పించియుండిరి శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆ కళాపరిషత్తుకు మొదటిసారి అధ్యక్షులై మంచిపేరు తెచ్చుకొనియుండిరి ఇపుడు రెండవసారి అధ్యక్షులై ఆ పేరు నుపోగొట్టుకొనుచున్నారు. వారు అరష్యాకు సంబంధించిన గ్రంథములను ఉపాధ్యాయులకుగాని విద్యార్థులకుగాని అందకుండ ప్రత్యేకముగనుంచవలసినదని ఆజ్ఞయొసగినారట. ఇపుడు ఈరహస్యముహిందూపత్రికయొక్క విలేఖరిచే బైటపడవేయబడగనే బ్రిటిషు ఆంధ్రదేశములోని సామ్యవాదపక్షపాతులకేగాక తదితరులగు ఆంధ్రయువకులకుగూడ మహాగ్రహముగలిగి పత్రికలలో ఇంతకాలము ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకొక్కదానికే ఇన్ని సామ్యవాదగ్రంథములుగలవని ఆంధ్రవిద్యార్థిలోకముయొక్క గర్వము సహింపవలదనుకు కట్టమంచివారి చర్యను నిందించుచు పత్రికలను తమవ్రాతలతో నింపుచున్నారు. తుదకీ కట్టమంచివారి వింతయాజ్ఞ కాంగ్రెసు స్థాయిసంఘ మహాకార్యదర్శియగు ఆచార్య కృపాలినిగారికి తెలియగనేవారు కట్టమంచివారిచర్యపూర్వముసముద్రపుటలలకుఆజ్ఞ ఇచ్చిన కెన్యూటు మహారాజుగారిచర్యవలెనున్నదనియు, రష్యానుగూర్చి గ్రంథములను చదువుటచే విద్యార్థులు విప్లవము తెచ్చిపెట్టుగ బుద్ధి అబారసుకురనుమాట నమ్మదగుచో, ఇపుడు నేర్పబడు చరిత్రలన్నిటిలోను విప్లవములను గూర్చిన చరిత్రలునుగలవుకొబట్టి చరిత్రలనే నేర్పుట మానవలసియుండుననియు, సైన్సునేర్పు లాబొరేటరీలలోనే బాంబులుకనుగొనిరి కొబట్టి సైన్సునుకూడ నేర్పుట తగదనియు, రామలింగారెడ్డిగారు తమచర్యచే ఇతర విశ్వవిద్యాపీఠములకుగానిలేని అప్రతిష్ఠను తెచ్చినారనియు ఒక ప్రకటనలో బాగుగా ఏకిపెట్టినారు. ఇట్లేఇంకను దేశమునందంతటను ఆందోళన జరుగుచున్నది

ఒంటెద్దు, గుఱ్ఱపుబండ్లవారల సమ్మెలు

సమ్మెలపద్ధతి మన భారతదేశమందు కూడ బాగుగా ప్రాకినది. ఇటీవల మన హైద్రాబాదులో మ.ఘ.వ. నిజాం ప్రభువుగారి రజతోత్సవ సమయమందును, లండనునగరములో ఉపజార్జి చక్రవర్తిగారి పట్టాభిషేకమహోత్సవము నాటి నరకును మోటారుబస్సులసమ్మె జరిగినది తెలిసియున్నది. ఇదిగాక పెద్దపెద్దమిల్లులు ఫ్యాక్టరీలుండుచోట కార్మికులు సమ్మెగట్టుట(ఉదాహరణార్థము బెంగాలురాష్ట్రములో జనుపనారసమ్మె, అహమ్మదాబాదులో నేతమిల్లులపనివారలసమ్మె, బెంగాలు నాగపూరు రైల్వేపనివారలసమ్మె-ఈమూడుసమ్మెలకు మూలములగుసమస్యలును ఇంతవరకు సంపూర్ణముగాపరిష్కరించబడక నేయున్నవి, ప్రతిదానిలోను కార్మికులువంచించబడి సమ్మెవిడువట్లు చేయబడినారు) మున్నగునవియు తెలిసియున్నది. తుదకు ఈసమ్మెలు గుఱ్ఱపుబండ్లవారలు, ఒంటెద్దుబండ్లవారలకును, చాకళ్లు,మంగళ్లు, పాకీవారలకునుకూడ ప్రాకినవి. ఇపుడు గుంటూరులో ఒంటెద్దు, గుఱ్ఱపుబండ్లవారలు తమవద్దనుండిపన్నులు వసూలు చేసియు,తమ బండ్లు నిలుచుటకు సౌకర్యములు చేయక, సౌకర్యమున్నచోట నిలచినపోలీసులు కఠినముగా హింసించుచుండుటవల్ల తమకష్టములను ప్రజలయొక్కయు ప్రభుత్వాధికారులయొక్కయు దృష్టికి దెచ్చుటకై జూను౭వ తేదినాడు సమ్మెకట్టిరి పోలీసులువిచారించి కారణమడిగిగనుగొనిపోయిరి ధనవంతులమాటచెల్లు ఈరోజులలో పెద్దపెద్ద కట్టుబాట్లుగల ఫ్యాక్టరీల కూలీలగతియే లొంగదీయబడుచుండ, ఈఒంటెద్దు, గుఱ్ఱపుబండ్లవారలసమ్మె ఏమాత్రము ఫలించగలదోనమ్మకము లేదు కానిఎండకాలములో గైలుబండిదిగిఒంటెద్దుబండిపైననో, గుఱ్ఱపుబండిపైననో ఇండ్లు చేరుటకు ఇపుడుఆటంకమేర్పడినది గనుకగుంటూరుప్రజలు కొంతగోలపెట్టుచున్నారు ఇది సమ్మెదారులకు కొంతతోడ్పాటు?

బస్సులలో ప్రథమ చికిత్సా సౌకర్యము

మైసూరుసంస్థానపు టాక్సుబోర్డువారు జూను౭వ తేది మధ్యాహ్నము సెక్రెటేరియటులో సమావేశమై మైసూరుసంస్థానములో ఎక్కడగాని సంచరించుబస్సులలో రాబోవుజూలైనుండి ప్రథమచికిత్సాసౌకర్యము లేర్పాటుచేయవలెనని ఆజ్ఞనొసగుటకుసూచనచేసిరి ఇదిచాల మంచిసూచన, దీనివలనబస్సుల ప్రమాదములకుగురియగు అనేకులకు సకాలమునఉపచారము లభించగలదు. ఏర్పాటుచేయుటకు భారతదేశమంతటికినిదియే ప్రథమము.

మార్కెటింగు ఆఫీసర్ల సమావేశము

భారతదేశమందన్ని రాష్ట్రములలోనుగల మార్కెటింగ్ ఆఫీసర్లు సిమ్లాలో సెప్టెంబరు నెలలో సమావేశమై చేపలపరిశ్రమనుగూర్చి పరిశీలన, భారతదేశపుసరకు మంచిధరలకు అమ్ముడుపోవుటకు ఉపకరించు గ్రంథములను తయారుచేయించి ప్రచురించుట—ఈవిషయములను గూర్చి ఆలోచించగలరు.

స్పెయిను ప్రభుత్వమునకు

స్నేహూపండితుడు ౨౦౦ పౌనులు పంపుట

కాశీ. జూన్ ౬

స్పెయినుప్రజలు ప్రజాప్రభుత్వపద్ధతిరక్షణకై పోరాడుచున్నందుకు కాశీజల్లారాజకీయసభవారు తమసానుభూతిని దెలిపిరి

కాంగ్రెసుకార్యకారిణీసంఘసభ్యుడగు ఆచార్య నరేంద్రదేవుగారు అసభలో ప్రతిపాదించుచు పండితజవహర్లాల్ నెహ్రూగారు స్పెయినుప్రభుత్వమునకు ౨౦౦పౌనులు పంపెనని చెప్పెను.

సరస్వతీ సభవారి సారంగధరలో అవకతవకలు

విమర్శకుడు

ఈ మధ్య సంఘముల సహాయార్థమై జరుగుఆటలు చాలజాస్తిఆయినవి. మొదట ఆంధ్రయువతీమండలిసహాయార్థమై ఒక నాట్య ప్రదర్శనము జరిగెను-తరువాత చెదర్‌ఘాట బాయ్‌స్కౌట్ల సంఘ సహాయార్థము మరియొకటి జరిగెను ఇంతలోనే వెంకటేశ్వరగుడికై సారంగధర నాటకము వేయబడెను. కాని యీమూడు సమాజములవారును ఇప్పటికిని ఆదాయవ్యయములు ప్రచురింపలేదు

ఇట్టినాటకములలో కళాపోషణయందు శ్రద్ధకానరాదు లేనిచో చిత్రాంగి పడకటింటిలో, అందులో ఆతురతతో వచ్చిన సారంగధరుని కూర్చుండబెట్టి లిప్‌స్టిక్ నుచేయించుట! చిత్రాంగిపాత్రకును, లిప్‌స్టిక్‌కు సుబ్బారాయషష్టికిని పెద్దపండుగకును ఎంతసంబంధముకలదో అంతేగలదు

ఇంక అసలు నాటకవిషయమై ఆలోచింతము ఈనాటకములో ఒక్కపాత్రపోషణగూడ సరిగాజరుగలేదు. కొందరునటకులమాటలు, వారిసంగీతము వారికే వినబడినవిగాని ప్రేక్షకులకు వినబడలేదు.

(౧) రత్నాంగిపాత్ర అధమాధమని చెప్పవచ్చును, వేషము గా బాలేదు. [అసలు చీరకట్టనే తెలియదు] భాషఅంతకుమొదలే బాగాలేదు-సంగీతమునున్న. పాత్రపోషణ అన్యాయము. వీరుకొన్నిపర్యాయములు౧౦౦గజములపోటీపందెము పరుగుతుచుండెవాలని తోచెడిది

[౨]సారంగధరునివేషము బాగుండెను కాని వారిభాషవారికే వినబడుచుండెను.

[౩]రాజరాజ నరేంద్రుని వేషభాషలు బాగుండెను-కాని పాత్రపోషణ బాగులేదు-

[౪] కర్ణునితో భారతమన్నట్లు యీనాటకములో ఉన్నదంతా చిత్రాంగిదేను, ప్రేక్షకులలోచాలమంది చిత్రాంగి నాట్యకౌశల్యమును మెచ్చుకొనుచుండిరి, పైగావీరి వేషభాషలు బాగుండెను-కానిసంగీతముమున్న-వీరు గొప్పనటకులు కాగలరు అయితేవీరుస్థానమువారినిమాత్రము అనుకరించగూడదు. ఇపుడు వీరికి మూడు సూచనలజేసెదను.

[౧] చిత్రాంగి కేవలము కులట యనియు మోహాంధకారిణియనియు, యనుకొన్న మొదటనుండి తుదివరకు అట్లేచూపవలయును. అట్లుగాక మొట్టమొదటకులటవలె, చేతులు త్రిప్పి మాటలుపాడిచి, నడుము త్రిప్పాతించి, తుదకు తుదకు ఘోరపంఘు మహాపాతకురాలైన అత్యంత ధైర్యవతిగా చూపుటఅన్న, చిత్రము తప్ప తైనమార్పుకల్పనలయినవ్ద్ద ద్రాక్షి తగుకారణములు చూపవలయును అపుడపుడు నా అస్వచ్ఛమైనదనియు, అమె సతీసావిత్రులవంటి వీరాంగనయనియు చూపవలయునన్న మొదటినుండితుదివరకు అట్లే పాత్రపోషణచేయవలయును మొదటినుండిన మున్నవక, అంతలోనే సింహమైనదనిచూపుట హాస్యాస్పదము. ఇంతకు ఈపాత్రపోషణ చేయుటలో యుక్తముగాని...ఆమె రాజకొమార్తెయనియు, మహారాజుగారిభార్యయనియు, బాలవిజ్ఞానవతియనియు మరువగూడదు-అమె వేశ్యవనితకాదు-అమెచేయుపనులు, మాట్లాడుమాటలలో ఏమాత్రము గాంభీర్యహీనత ఉండకూడదు. ఈరెండు, గుణములేగాక అమెకువేరేవిద్రైన గుణములువ్యర్థలచుకొన్ననటకునికి స్వేచ్ఛయున్నది. కాని మొదటినుండి తుది వరకు పాత్రపోషణ ఏకరీత్యా [consistant] యుండవలెను.

[౨] వీరికి సంగీతము రాదుఅని మొదలే వ్రాసియుంటిని, సంగీతమురాకపోయిన పాటలులేకనే నాటకము జేసినఏలాటితప్పులేదు-కాని పాటపాడదలచుకొన్న రాగింపు గాపాడవలయును-పైగావీరుమాట్లాడుమాటలు,స్పష్టము మధురముగా, సభ్యులకు వినబడువట్లు గా తొందరలేకుండునట్లుగా నుండవలయును, ఈలోపములకు ముఖ్యకారణమేమన, మననటకులు ఏదోయొకనాటకము వేయవలయునని అప్పటికప్పుడు తయారుచేసికొని వచ్చెదరేకాని, నాట్యకళాకౌశలులు కావలయునని ఆశయముతో సామాన్యముగా ప్రతిదినముదానిని ఆరాధన చేయరు-ఇదిమిక్కిలిపొరపాటు- సభ్యులు ప్రతిదినము దేహారోగ్యముకొరకు కొన్నినిముషములైన వ్యాయామము ఎట్లుచేయవలయునో, అట్లేప్రతిదినము నటులుకూడతమపాత్రలను అనుభవము చేసికొనవలయును,

[౩] స్త్రీపాత్రమును ధరించువారు దళసరితనమును తగ్గించుకొనవలయును,

ఈవిషయములు వీరు తప్పక గమనించినచో వీరు ఆంధ్రనాట్యరంగమున గొప్ప నటకులు కాగలరు.

జాగ్రతగల ప్రయాణీకుడు బాధ్యతనువహింపడు

ప్రయాణముచేయునప్పుడు రొక్కమును వెంటనుంచుకొనుట బాధాకరమును అపాయకరమునైయున్నది. నిర్విచారముగా ప్రయాణము చేయదలచినయెడల

సెంట్రల్ యొక్క

ట్రావెలర్సు చెక్కులను ఉపయోగింపుడు

అవి:—

1 నష్టము కలుగకుండ కాపాడును.
2 రొక్కముకంటె సులభముగా తీసికొనిపోవచ్చును.
3 25,50,100 రూపాయిలు మొత్తములలో దొరకును.
4. హెడ్డాఫీసులోను మా ఖ్యమైన బ్రాంచిలలోను దొరకును. ఏబ్రాంచిలోనైనను పేఅఫీసులలోనైనను నగదు యివ్వబడును.

పాలిసీలు హాలీనాణెములో ఇవ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలిలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణమువల్ల రెండింతల లాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన నగదు విలువలు, గ్యారంటీచేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. నివ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. అండ్ జ మ్యారెన్సు కంపెనీ, లిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి:— హనుమకొండ (దక్కను)

చదువుకొన్న ఏజంట్లు కావలెను—

[illegible]

[illegible]౬ వ పేజీ తరువాయి

హరికథను పోలీసువారిచే ఆపించుట

వైశ్యకులాభిమానులకు హరిదాసుని క్షమాపణ

(విలేఖరి)

హైదరాబాదు: ౨౬-౨-౪౬ ఫ, వైశ్యులకు వైశ్యసోదరులు విజ్ఞప్తిని చేసుకున్న కరపత్రములగురించి వైశ్యులందరికి తెలిసిన విషయమే. హరిదాసులవారు అగ్రహముచే వైశ్యులను నిందించినపలుకులు పలువురు వైశ్యసోదరులువిని హరిదాసులచే కథలు చెప్పించుటకు ఆమోదించి కరపత్రములుపంచి కథ చేయించుటకు సిద్ధముగానుండగా, అభిమానముగల వైశ్యసోదరులుకొందరు ఇట్లు నిందించిన వారికథలకు ఆమోదించి చేయించుట పనికిరాదని ఆపవేయుట ఉచితమని వైశ్యసోదరులకడ్డకి వచ్చివేడుకొనిరి. వినని వారిని శ్రీయుత ఉప్పలవెంకయ్య శ్రేష్ఠి, తేలుకుంట వేంకటేశ్వరరావువకీలు, విశ్వనాథంబాలయ్య గుప్త మొదలగువారలు ఇట్లుచేయించుట గౌరవహానియనియు కథను మాన్పించవలయుననియు ఆ సెకవినముల బ్రతిమాలినను వినలేదు. అపుడు వైశ్యాభిమానులు కొందరు రక్షకశాఖాధ్యక్షులవారివద్దికివెళ్లి కథను ఆపివేయించుటకు అమీనుగారిని వెంబడించుకొనివచ్చి కథనుఆపివేసిరి. అంత బ్రహ్మశ్రీ కొంపల్లిజ్వాలయ్య మహేశ్వరయ్యగారు నిందావాక్యములను వాపసు తీసుకొందుమని వేడుకొనగా అందుకు వారు సమ్మతించిరి. ఈతలజడిసమయమందు సుమారు ౫౦౦ ఏనువందలమంది యుండిరి. క్షమాపణ ఒప్పుకొనినతరువాత కథను సుమారు ౧౦౦ మంది వుండిరి. అంతవరకు ఈనగరములో వైశ్యులెల్లరు ఏకీభవించివుండిరి. ఇతరబజారులలో వైశ్యులు కులాభిమానముకొరకు-తమకుగల గౌరవము కాపాడుకొనగలరని ప్రార్థించుచున్నా

మేరువకుల సేవాసంఘము

(సుల్తానుబజారు హైదరాబాదు-దక్షిణ)

ప్రథమ వార్షికోత్సవము

(విలేఖరి)

ఈశ్వరనామసంవత్సర వైశాఖ బ॥ ౫ [మే ౩౦. ౧౯౩౭] ఆదివారము సాయంత్రము ౬ గంటలనుండి రెడ్డిబోర్డింగుహాలులో శ్రీయుత కొటారం [నిలిపిటోబ] గారి యధ్యక్షత క్రింద ఈవార్షికోత్సవము జరుపబడెను. ఆట్టి సందర్భమున స్వకులసోదరులేగాక వీరిహితముగోరు ఇతరమహాశయులు [దిగువ్రాయబడినవారు] ఉపన్యసించిరి.

ఆడపిల్లలచే ఈశ్వరప్రార్థన, భజన చేయబడెను. జీవరక్షా ప్రచారకమండలివారిచే సక్రమముగా భజనచేయబడెను. శ్రీయుత కొటారం విఠోబగారు అధ్యక్షులుచేయబడిరి. శ్రీయుత బుర్రానరసింహులుగారిచే శాస్త్రిమువందును సేవాసంఘముయొక్క శాఖలను స్థాపించుటనుగూర్చి మాట్లాడబడెను. శ్రీయుత ఏ బి. వరసారెడ్డిగారు సంఘముయొక్క ఆర్థికస్థితిని వృద్ధిచేయుటకై మాట్లాడెను. శ్రీమతి ప్రభావతిదేవిగారు యువతీమణులు ఈజాతీయసంఘమునందు చేరుటకై ప్రోత్సహించెను. సులోచనాదేవి గారు స్త్రీలు గూడా పురుషులకష్టములలో భాగమును తీసుకొనుట ధర్మమని తెలియజేసెను. వెన్న లక్ష్మయ్య గారు రిపోర్టు చదివి వినిపించిరి. దాదా రాజయ్యగారు సమానత్వముపైమాట్లాడిరి. విఖ్యాతసరోపకారులగు రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఒ.బి.ఇ. గారు దయచేసి సద్గుణములకించిరి. బూర్గుల రామకృష్ణారావుగారు బి ఏ.,ఎల్ ఎల్ బి. గారు జాతీయాంగ్వైకమత్యము కలుగవలెనని అతిఉత్సాహముతో మాట్లాడిరి. రామచంద్రనాయకు బ్యారిస్టరుగారు జాతీయోన్నతి, ఆర్థికస్థితి. విద్యాభివృద్ధి, ఐకమత్యము—ఇవి మేరువకులములో కలుగుటకై మంచి మంచి ఉదాహరణములిచ్చుచు తత్కాలము నుంచే విన్నవుపదేశములను అచరణములోనికి తెచ్చుకొనుటల బోధపంచిరి. ఇంతియేగాక కులవృత్తిని వృద్ధిపరచుటకును మరియు కులములో సభ్యత వుండవలెననియును మరి ఇతరవిషయములపై చాలాబాగుగా ఉపన్యసించిరి. శ్రీయుత కోపూరు రామయ్యగారు సంఘనిధికి ధనసహాయముకోరిరి. అంతెమెన అధ్యక్షులవారి ఉపన్యాసముతో కార్యమునుగింపబడెను.

ము, ఇట్టి కులగౌరవమును కాపాడినందులకు శ్రీయుత తేలుకుంట వేంకటేశ్వరరావు, ఉప్పల వెంకయ్య శ్రేష్ఠి, విశ్వనాథంబాలయ్య గుప్త గార్లకు ధన్యవాదములు.

— కులాభిమాని

శ్రీ శివభజన సమాజము

శికింద్రాబాదునందు పైసమాజము స్థాపించి చాలాసంవత్సరాలైనది. ఈసమాజమువారు సుమారు పదిసంవత్సరములకు పూర్వము సమాజమునందు కొన్నిశతాబ్దముల గ్రంథములచేర్చి "శ్రీ శివభజన సమాజ విద్యాభివృద్ధికొరకు సంఘము" అనునామముతో స్థాపించియుండిరి. ఇపుడు [illegible] గ్రంథములెన్నో నూటగట్టి పైకెనకవేసి [illegible] శ్రీశివభజనసమాజము అ[illegible] మా[illegible] సమాజము [illegible] ఈ [illegible] యాగల పట్టించుట చాలా విచారకరము. వానిని పునరుద్ధరించుటయో, లేక గ్రంథములను యేదేని గ్రంథాలయమునకు సమర్పించుటయో జరిపెదరని [illegible] గ్రంథాలయములకు [illegible] భజనాయకుల కుపకారికాగల బాగుండునని నాయనవి.

"ఒక గ్రంథాలయాభిమాని"

స్త్రీల పునర్వివాహము

[ఒకవిలేఖరి]

ప్రజాహితకార్యములకై గొప్పదానమొసంగిన కీర్తిశేషులగు సర్ బన్సీలాలుగారు తాము అరులక్షలరూప్యములనిచ్చి స్మశానవాటికగానుండిన నాగన్నకుంటను నివాసయోగ్యముగా చేసి బన్సీలాలుపేటగామార్చిన ఈమహనీయుని దానము సార్థకమైనది ఇదియునుగాక ఆపేట సంస్కరణములనుసరిస్తున్నది. శ్రీయుత ఆంగిరపు దామోదరగుప్త, శ్రీయుత ఎం. ఆర్. కే. లక్ష్మీనరసింహముపంతులు బి.యస్సి. గార్లు సంస్కరణప్రియులు. మొదటివారు వైశ్యులలోను. రెండవవారు బ్రాహ్మణులలోను సంఘసేవజేయుచున్నారు.

నిన్న అనగా ౧ వ జూన్ మంగళవారము రాత్రి ఒకగొప్పవివాహము జరిగినది. వధువు శ్రీమతి వీరమణిఅమ్మ్మ [illegible] ఇబ్రాహింపట్నపునివాసి. వరుడు శ్రీయుత హనుమంతరావు [illegible] హైదరాబాదు, వయస్సు ౨౬ సంవత్సరములు. [illegible] సమ్మతించి శ్రీయుత [illegible] గారి ! ప్రోత్సాహముచేత [illegible] జయప్రదముగా జరుపబడెను. [illegible] స్త్రీపురుషులును తరలివచ్చి వివాహమునకు సాక్షులైరి. [illegible] సనాతనపు [illegible] ఈవివాహముకూడ బ్రహ్మశ్రీ పుల్లయ్యగారిచే జరుపబడెను. వివాహానంతరము వచ్చిన వారికి భోజన తాంబూలాదులనొసగి [illegible] శుభముగిసెను. శ్రీయుత దామోదరగుప్త గారు సామాన్యస్థితిలోనున్నను గొప్ప పలుకుబడికలవారు. వీరిప్రయత్నములవలనను. వీరిప్రోత్సాహముచేతను ఆనేక వైశ్యస్త్రీ పునర్వివాహములు జరుపబడినవి. ఈసంఘసేవకుల కు భగవంతుడు తగినబలమును ఐశ్వర్యమునిచ్చుగాక!

పరిశీలనతో చిత్తగింపుడు

1936—37 సంవత్సర ఫలితములు (12 నెలలు 1-4-36—31-3-37)

సర్వతోముఖమగు [illegible]భివృద్ధిని సూచించుచు చాల సంతృప్తికరముగనున్నవి·

క్రొత్తవ్యాపారము:	రు **33** లక్షలు
భీమానిధి:	**$15\frac{1}{2}$** ,,
సాలీనా ఆదాయము	**$6\frac{1}{4}$** ,,

1935లో

క్రొత్త వ్యాపారము	**27** లక్షలు
భీమానిధి	**12** ,,
సాలీనా ఆదాయము	**5** ,,

ఇంకను జయప్రదమగు భవిష్యత్తున కెదురుచూచుచు,
ఇంకను అత్యధికమగు ప్రజామోదమును, విశ్వాసమును
బడయుటకు మీయెల్లర తోడ్పాటు నర్థించుచున్నది.

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

మచిలీపట్టణము

గా. జగన్నాధం
నిజాంరాష్ట్రమునకు చీఫుఏజంటు

The best medium for reaching 7 million Andhras of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము! గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Mondy 14—6—1937 | No. 11

శ్రీయుత మహాదేవ దేశాయిగారు ౫ జూను తేదినాటి "హరిజన" పత్రికలో "వారలేఖ" యను శీర్షకక్రింద కాలెన్బాకుగారిని గురించి ఈ క్రిందివిధమున వ్రాసియున్నారు:—

పోయినవారము నేను, కాలెన్బాకుగారు దాతలలో చక్రవర్తియనియు, దానము చేయుటకే సంపాదించవలెనను సిద్ధాంతమందు విశ్వాసముగలవారనియు పాఠకులకు తెలియజెప్పుచు చితిని తనకున్నిటికంటె ఎక్కువఇష్టమైనదానిని దానము చేయుటకంటె అతని హృదయము అంతగా ఆకర్షించగలది మరియొకటిలేదు అట్టిదానములను చేయగలవారలనుగూర్చి అతడెప్పుడును వినకుతూహలియై యుండును. యూరోపుఖండములో అతడు సంచారము చేయునప్పుడు, అతడు యాత్రకైపోయిన అనేకపుణ్యస్థలములలో రస్కిను మహర్షియొక్క జన్మస్థానము, ఫ్రాన్సిస్ మహర్షి నామముచే శోభాయమానమైయుండు పెరూగియా మరియు అస్సిసీ—అనునవిరెండు, తనతోడి మానవులకొఱకై తనప్రాణమునర్పణచేయు మనుజునికంటె ఎక్కువప్రేమఎవరికిని ఉండదని ప్రపంచమునకంతటికిని నిరూపించిన శాంతి చక్రవర్తియొక్క పాదవిన్యాసములచే పునీతమైన పాలస్తీనులో ఉండినంతకాలము అతడుమరెచటను నుండలేదు అతనికి గాంధిమహాత్మునిలోకనబడిన గుణములన్నిటిలోను విశిష్టతమైనది ఆత్మార్పణము ఆగుణమే అతని హృదయమును మహాత్మునివైపు అంతగా ఆకర్షించుచున్నది తిరుగుకుచేరగానే అతడు మొట్టమొదట యూరోపుఖండములోను దక్షిణ ఆఫ్రికాఖండములోను అన్నిప్రాంతములనుండును నుండు తనమిత్రులకనేకులకు పంపుటకై స్వరచితమైన గాంధిమహాత్ముని జీవితచరిత్ర గ్రంథములు కొన్ని కావలెననెను అతనికి ఏమాత్రమైనను స్వల్పహితము చేయుము, అతడు దానికి ప్రతిఫలముగనీకు పదిరెట్లుఉపకారము చేయును గాంధిమహాత్ముని హృదయమునందు అచలితముగను ద్రవణైనాటుకొనిన శ్యామలభట్టుఅను గుజరాతీయమహాకవి రచనలలోని ఈక్రిందివచనము లు కాలెన్బాకు ఆదర్శముగనున్నట్లు తోచుచున్నది

> ఒకచెంబెడు మంచినీళ్లిచ్చినవానికి మృష్టాన్నభోజనము పెట్టుము,
> దయతో ఆదరించినవానికి భక్తితో సాష్టాంగ ప్రణామమాచరింపుము,
> ఒక్కరాగిపైసను ఒగ్గాదున్నో చే[illegible]ంచుము,
> నీప్రాణము రక్షించినవానికై ప్రాణమిచ్చుటకు వెనుకాడకుము,
> సత్పురుషుల వాక్కులీట్లుండునని తెలిసికొనుము
> వారలకుచేసిన ప్రతి ఉపకారమునకును వారలుపదిరెట్లప్రత్యుపకారము చేతురు
> నిజముగా మహాత్ములగువారలు మానవులనందరియందును సమభావులు,
> వారలుచేసిన అపకారమునకుకూడ సంతోషముతో ప్రత్యుపకారము చేతురు.

గాంధిమహాత్ముని జీవితములోని కొన్నిఘట్టములు అతనిహృదయమందు విస్పష్టలిఖితమై

ధోవతికట్టును ప్రేమించు కాలెన్బాకు

—మహాదేవ దేశాయిగారు

న చిత్రమువలె లగ్నమైనవి అట్లులగ్నమైనవాటిలో గాంధిమహాత్ముని మీర్ ఆలం గారు ఎదుర్కొనుటయు, దానికి గాంధిమహాత్ముడు చేసిన ప్రతిక్రియావిధమును, గాంధిమహాత్ముడు చేసినఉపవాసములును (ఆ ఉపవాసములలో మొదటిది కాలెన్బాకుగారి ఇంటిలోనే మొదలుపెట్టబడియుండెను)—ఈఘట్టములు చాల స్పష్టముగా మనస్సునకట్టునట్లు లగ్నమైనవి (౧౯౩౨వ సంవత్సరమందు జరిగిన పవిత్రోపవాసకాలమున తొనవరకును కాలెన్బాకుకూడ ఉపవాసము చేసియుండెనను సంగతి జ్ఞాపకముంచుకొనదగినది,

అతడు అవిధముగ తనవాటిని దానము చేయుటజూచి ఆశ్చర్యపడినవానికి అతడు గాంధిమహాత్మునివలన వినిన ఒకకథనుచెప్పును ఆకథను గాంధిమహాత్ముడు నూర్లకొలదిసారులు మరలమరల చెప్పియున్నాడు, ఇదిగోఆకథ

"అనేకసంవత్సరములకు పూర్వము ఒకడు ఒకగుహలోచేరి, ఎట్టి విచారములుగాని లేక,ఏట్టి ఆస్తిభారముగాని లేకనిశ్చింతుడైఅందునివసించుచుండెను-అతనికఆహారముకావలసివచ్చినపుడు, అతడుఆహారమునకైవెదకుచు అడవికి పోవుచుండెను దప్పికైనపుడుఅతడుసమీపమందున్న ఏదేనియొకతోటనుండి నీరుత్రాగుచుండెను,ఒకరోజు అతనినిమాచుటకు అతనిసోదరుడు వచ్చి చాలవిలువగల పిల్లితోళ్ళను అతనికిచ్చిపోయెను-అవిచాలమృదువుగాను, మెత్తగానుఉండి అతనిహృదయమును ఆకర్షించెను- అదిమొదలుకొనిఅతనికి వాటిపైతప్ప మరిదేనిపైగాని తలపుపోలేదు-మఱుసటిరోజు ఉదయము అతడు తనఆహారముకొఱకై వేటాడబోయినపుడు అపిల్లితోళ్ళను దొంగలెత్తుకొనిపోవ వీలులేకుండ జాగ్రత్తగదాచిపెట్టనిది ఒయలుదేర మనస్సు పుట్టలేదు-ఇదివరకుఅతడు గుహవిడిచిపోవునప్పుడు ద్వారమునుతెఱచియుంచియే పోయెడివాడు-ఇతనికిఅప్పుడు సంరక్షించుకొనవలసిన ఆస్తియేమియు లేకుండెను-కానిఇపుడు అతడు పిల్లితోళ్ళ దొంగలెత్తుకొనిపోకుండ సంరక్షించుటకై గుహాద్వారమునకొక పెద్దబండను అడ్డపెట్టవలసివచ్చెను-ఇన్నిఏర్పాటు చేసికొనిపోయినను అతనిమనస్సు వేటలోగాక పిల్లితోళ్ళపైనుండెను-అందుచేనతడు అపిల్లితోళ్లను గుహలోనట్లువదలిపెట్టవచ్చుట యుక్తమా యని ఆశ్చర్యపడసాగెను-వాటిని శరీరమున ధరించినచ్చియుండినబాగుండెడిదేమోయని తలచసాగెను-అతనికుమారుడు తండ్రికంటె ఎక్కువ వివేకముగలవాడు- తనతండ్రి ఎందుచేత అట్లుశాంతిలేకయుండెనో అతడుకనుగొనెను అతడు తనతండ్రితోనిట్లనెను "ఈపాడు పిల్లితోళ్లే మనఆనందమును చెడగొట్టినవి. ఎట్టి విచారముగానిలేక మనముండగా, అవి మనకు లేనిపోనివిచారమును తెచ్చిపెట్టినవి ఈమన శాంతిభంగకరములైన పాడు పిల్లితోళ్ల నేల అవలపారేయరాదు?" కనుక వారువాటిని పారవేసిరి

ఇప్పటికిని కాలెన్బాకు, నేత్రములు వినోదమునుసూచించుచుండ, ఇట్లనుచుండును "నావద్ద యెన్నిరోపిల్లితోళ్లున్నవి. వాటిని ఒకదానితర్వాత నొకదానిని తీసిపారవేయుచుండును." నిజము అతడన్నమాట. తోడిమానవులకై ఆత్మార్పణము చేసినవారలకు మలమూత్రనిలయమగు ఈశరీరము పిల్లితోలుకంటె ఘనముగాదు-

ఆడంబరములేని జీవనము

కనుకనే అతనికి నిరాడంబరజీవనము అతిప్రియమైనది—నిరాడంబరత్వము అతనిపరమార్థముకాదు, ఈజన్మఎత్తినందుకు సాధించదగిన మరియొకగొప్ప ఆదర్శమునుసాధించుటకు అతనికి నిరాడంబరత్వము సాధనము అతడు అన్ని భోగములనుఅనుభవించినవాడు,తనసొంతకారులో యూరోపుఖండమునుండా ఆసియాఖండమునకు సంచారముచేసినవాడు, అధికముగసంపాదనచేసి అధికము ఖర్చుచేసినవాడు. కాని అతనివర్తనము చూచినవానికి మాటలతోచెప్పిన నమ్మలేనంత నిరాడంబరమైనది. "పాశ్చాత్యులననుకరించుచు భారతదేశ శీతోష్ణములకు ఏమాత్రముసరిపోని వేషములను, అలంకారములను ధరించువారలు సంపూర్ణముగా మారవలెనన్నారు. కొలతకునంత పరిశుభ్రమైనగాలిని ఎప్పటికప్పుడుక్రొత్తగా శరీరమందలి ప్రతిరంధ్రమునకును ప్రవహింపజేయుట కనువుగనుండుధోవతికంటె శ్రేష్ఠమైనదేదియు భారతదేశశీతోష్ణస్థితినుద్దేశించి సృజించబడియుండలేదు. అతడును ఈదేశమందు ధోవతినిసరిగా కట్టుకొనువిధమునెఱిగినవాడై, శరీరముపై మరేమియు ధరించక, దినమంతయు, అనాచ్ఛాదితపాదుడై యుండును. అతడు గాంధిమహాత్ముని కలిసికొనినదిమొదలు సంపూర్ణముగ త్రాగుడుమానిన, శాకాహారియై, చుట్టలు, బీడీలుమున్నగు ధూమపానములవదలియున్నాడు అతనికేమియు ఇవ్వదగినవని మంచినటిగాని, కాఫీగాని లేకున్నను అతనికి కష్టము లేదు. రాట్నము ఆడునప్పుడు పుట్టు మనోహరమగు శబ్దము అతనినాకర్షించినది-అతడు నూలువడకుటకూడ చాలమట్టుకు నేర్చుకొనినాడు- తాను దక్షిణాఫ్రికాకు పోయినప్పుడు ఆఫీసులో మామూలుపనిచేసి శ్రమ తీరిన ఇంటికిరాగానే రాట్నముపై నూలువడకుట వినోదముగా నుండగలదని అతని తలంపు-కనుక ఆఫ్రికాకు పోయినపుడతడు పాలస్తీనునుండి ఎవరినిగాని రప్పించి, అతనికి ఖాదీ తయారుచేయుట నేర్పించి, ఆనేర్చుకొన్న దానిని పాలస్తీనులోనిదయూదులకు నేర్పుట కేర్పాట్లు చేయదలచియున్నాడు- అతడు యూదుజాతీయుడు, యూదుజాతీయుల క్షేమమునకై పాటుపడుటకు అతడు దీక్షవహించియున్నాడు-అతడుతాను యూదుడనని గర్వముతోచెప్పుకొనును-కాని జర్మనీయుడనబడుటకు అతనికిష్టములేదు-టోలరునలెనే, అతడు "నేనుఇదివరకు జర్మనుజాతీయుడనుగనుంటిని," అని చెప్పుచునుండును-

(ప్రతులన్నియు ఖర్చైనవరకు అలసించి "హిందువుల పండుగలు" అను గ్రంథము దొరకలేదని నిరాశ చెందుచున్నారు)

అట్లాగే
ఆలసించి నిరాశ చెందకుడు!
నిజాంరాష్ట్రపరిపాలనము
ఇకకొలది ప్రతులుమాత్రమే యున్నవి.
౨౦౦ పుటలు — ధర ౬ అణాలు.
కొంతకాలములో ప్రతులన్నియు ఖర్చైనను
మరల విచారించిన ఫలమేమి?
రెండుప్రతులకన్న ఎక్కువ తెప్పించువారికి వి. పి. గా పంపబడును ఒక్క ప్రతికోరువారు టపాటిక్కెట్లు పంపవలెను.
దొరకుచోటు — "మేనేజరు గోలకొండపత్రిక"
ఆంధ్రశ్రీకంపెనీ ౧౯౯౧ ఈసామియాబజారు. హైద్రాబాదు దక్కను.
కొండావీరయ్య బుక్సెల్లరు మహంకాళివీధి, సికింద్రాబాదు.
కొల్లపాపయ్య బుక్సెల్లరు ఖమ్మంమెట్టు ఎన్. ఎస్. రైల్వే

గోలకొండ కథలసంచిక
చందాదారులకు వెల రు ౦-౧-౦
ఇతరులకు [illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy